



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

మంగళవారం 2 సెప్టెంబర్ 2025 పేజీలు 8


### ఇక్కడున్న ప్రజాప్రతినిధులకు కండువల మీద ఉన్న శ్రద్ధ..

# అభివృద్ధి మీద లేదు..

- ప్రజా సమస్యలపై బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ
- రోడ్లు గతుకులమయం అయినా ఈ నేతలకు పట్టదా...?
- కోర్టు అనంతపురం రోడ్డుకు మారిస్తే వాళ్ల భూములు రేట్లు పెరుగుతాయంట
- కోర్టుకు నిర్మాణంలో రాజకీయమా...?
- నిరసన ర్యాలీలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ





**గద్వాల ప్రతినిధి మేజర్‌న్యూస్:** పదేళ్లలో నేతలు బాగుపడ్డారు తప్పితే. నడిగడ్డ అభివృద్ధి కోసం ఆలోచించలేదు. అందుకే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లుంది. గద్వాలజిల్లాలోని ప్రజా సమస్యలపై బీజేపీజిల్లా శాఖ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ. పాల్గొన్న బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్‌నగర్ ఎం పీ డీకే. అరుణ, రాష్ట్ర అధికార ప్రతినిధి, గద్వాల జిల్లా ఎన్నికల ఇఛార్జ్ వీరేంద్ర గౌడ్, జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, జనరల్ సెక్రటరి స్నిగ్ధా రెడ్డి, పార్టీ జిల్లా ముఖ్య నాయకులు. జిల్లా పార్టీ ఆఫీస్ నుంచి గాంధీ చౌక్, పాతబస్టాండ్, కొత్త బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా, రైల్వే బ్రిడ్జి మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ పెద్ద సంఖ్యలో వందలాదిగా పాల్గొన్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు జైబీజేపీ, దొంగలరాజ్యం దోపిడి రాజ్యం నినాదాలతో మర్మోగిన గద్వాలటౌన్ కలెక్టర్ కార్యాలయం ముందు బైటయించి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదలు. జిల్లాబీజేపీ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ బీఎం. సంతోష్‌కు 20 ప్రధాన ప్రజా సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేసిన ఎంపీడీకే అరుణ ద్యాసంతా దోచుదుమీదనే ఇక్కడున్న ప్రజాప్రతినిధులకు కండువాల మీదున్న శ్రద్ద. అభివృద్ధి మీద లేదు. ఆయన ఎప్పుడు ఎ పార్టీలో ఉంటాడో ఎవరికీ తెలియదు. అభివృద్ధి కోసమట కాంగ్రెస్ లో చేరడట మరీ గతంలో అధికార పార్టీలో ఉంది ఏం చేసాడో చెప్పాలి. అధికారం ఎ పార్టీలో ఉంటే ఆపార్టీలో ఆయానుండాలా..? అందుకే ఇప్పటికి జనాలకు తెలియడం లేదు. ఒకసారి టిఆర్ ఎస్ అంటాడు.. ఇంకోసారి కాంగ్రెస్ అంటాడు. ఇప్పుడు ఎటు గాకుండా మధ్యలో ఊగిసలాడుతున్నాడు. ఇక్కడ గెలిచి కాంగ్రెస్, బి ఆర్ఎస్ నేతలు బాగుపడ్డారు తప్పితే నడిగడ్డ అభివృద్ధిపై దృష్టి పెట్టలేదు. ఏది అభివృద్ధి..? తుమ్మిళ్ల, నెట్టెంపాడు, గట్టు ఎత్తిపోతల, ఆర్డీఎస్ ప్రాజెక్ట్ ఇంకా ఎందుకు పూర్తి చేయలేదు. ర్యాలంపాడు, జూరాల ప్రాజెక్ట్ లేకేజీల సమస్య ఎందుకు సరి చేయలేదు. ఉమ్మడి గద్వాల జిల్లాలో నేను ఎమ్మెల్యే ఉన్నపుడు వేసిన రోడ్లు తప్పితే మీరెక్కడ రోడ్లు వేశారు. పిల్లిగుండ్ల కాలనీలో నేటి తాగు నీరు ఇవ్వలేని దౌర్భాగ్యంలో ఇక్కడ పాలకులు ఉన్నారు.

మిగతా 2లో

# బీసీల రిజర్వేషన్
## బిల్లు ఆమోదం చారిత్రాత్మకం

- యూరియా కొరతపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం
- డీసీసీ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** బీసీల 42 శాతం రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందడం చారిత్రాత్మకమని, డీసీసీ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.
సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. దాని ప్రకారం అసెంబ్లీ సమావేశాల్లో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును పాస్ చేయించడం జరిగిందన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందడంపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రివర్గానికి, టీపీసీసీ అధ్యక్షులుకు ధన్యవాదాలు తెలుపుతున్నాం. ఈనెల 3వ తేదీన మూసాపేట మండలానికి సీఎం రేవంత్ రెడ్డి రానున్నట్లు తెలిపారు. వేముల శివారులోని ఎస్‌జిడి ఫార్మా వద్ద కొత్తగా ఏర్పాటు చేసిన రెండో యూనిట్‌న ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేయనున్నట్లు వెల్లడించారు. యూరియా కొరతపై బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు తమ స్వార్థ రాజకీయాల కోసం ప్రజాప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. యూరియా కోసం రైతులు ఎవరూ ఆంధ్రాశన చెందవద్దని కోరారు అధికారులు ఎప్పటికప్పుడూ పర్యవేక్షణ చేస్తున్నారని, ఎరువుల కొరత లేకుండా చూస్తామని అన్నారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు వేణుగౌడ్ మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్లో రాహుల్ గాంధీ ప్రకటించిన విదంగా రాష్ట్రంలో సీఎం నేతృత్వంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

మిగతా 2లో

# జిల్లా అభివృద్ధిపై సమీక్ష : కలెక్టర్

- అధికారులు గురుకులాల సందర్శనను తప్పనిసరిగా చేయాలి
- గురుకులాల్లో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి
- స్థానిక సంస్థల ఎన్నికలకు అధికారులు సంసిద్ధంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లాలోని వివిధశాఖల అధికారులతో కలిసి జిల్లా అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. సోమవారం కలెక్టర్ తనఛాం బర్‌లో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వ హించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లాఅధికా రులతో సమావేశమై జిల్లా అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమాల పురోగతి, అమలులో ఉన్న అడ్డంకులు, ప్రజలకు అందుతున్న సేవలపై సమగ్రంగా చర్చ జరిగింది. అధికారులంతా సమన్వయంతో పనిచేసి, లక్ష్యాలను నిర్దిష్టంగా చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో పారదర్శకత, వేగవంతమైన అమలు మీద దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోనీ అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు విధానాన్ని విధిగా పాటించాలని, ఈనెల నుంచి బయోమెట్రిక్ హాజరు ద్వారానే కలెక్టరేట్‌లోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది జీతాలను విడుదల చేయనున్నట్లు, ఆ విధమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సమయపాలన పాటించని అధికారులు సిబ్బందిపై కఠిన చర్యలు ఉంటాయని, తను ఆకస్మికంగా కార్యాలయాన్ని సందర్శించేటప్పుడు సిబ్బంది అందుబాటులో లేకుంటే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సూచించారు. ప్రతి శాఖకు సంబంధించిన పురోగతి, ప్రగతి వివరాలను తనకు పంపించాలని తెలిపారు. వివిధ శాఖల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో వేగం పెంచేందుకు, శాఖల పనితీరును సమీక్షించడంతో పాటు సమావేశాలను నిర్వహిస్తూన్నట్టు ఆయన పేర్కొన్నారు. అధికారులు సమర్ధవంతంగా పనిచేయాలని, లక్ష్యాలను గడువులోపు

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
మంగళవారం
2 సెప్టెంబర్ 2025

## జిల్లా అభివృద్ధిపై సమీక్ష : కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి)

పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. వివిధ శాఖల నుండి కలెక్టర్ అనుమతికై వచ్చే ప్రతి ఫైల్ ను ఈ ఆఫీస్ ద్వారానే తనకు పంపించాలని కలెక్టర్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు వారికి కేటాయించిన గురుకులాలను తప్పనిసరిగా సందర్శించాలని ఆదేశించారు. విద్యార్థుల సంక్షేమం, విద్యా ప్రమాణాల మెరుగుదల దృష్ట్యా, ప్రతి అధికారి వారానికి కనీసం ఒక్కసారి ఆయా గురుకులాలను సందర్శించాల్సిందిగా సూచించారు. విద్యార్థుల అవసరాలను నేరుగా తెలుసుకుని, అవసరమైన వనరులు, సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గురుకులాల్లో బోధనాపద్ధతులు, వసతి, ఆహారం, ఆరోగ్య అంశాలపై సమీక్ష జరిపి, సమస్యలను పరిష్కరించేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గురుకులాల సందర్శన సమయంలో అధికారులు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతున్నదా లేదా అన్న విషయాన్ని ప్రత్యేకంగా పరిశీలించాలి. విద్యార్థులకు పోషకాహారంతో కూడిన, రుచికరమైన భోజనం అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. భోజన నాణ్యతపై తరచూ సమీక్షలు జరిపి, అవసరమైతే వెంటనే మార్పులు చేయాలన్నారు. నాణ్యమైన భోజనం విద్యార్థుల ఆరోగ్యం, అభ్యాసంపై ప్రభావం చూపుతుందన్న విషయాన్ని గుర్తుంచుకుని, అందులో ఎలాంటి అలసత్వం ఉండకూడదని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మండలాల ప్రత్యేక అధికారులు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కావలసిన అన్ని ముందస్తు ఏర్పాట్లు విధిగా చూసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల్లో అవసరం ఏర్పాట్లు నెలకొల్పేందుకు అధికారులు తమకు కేటాయించిన మండలాలను సందర్శించి ఎంపిడిఓ లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.

## వర్చువల్‌గా లైట్లను ప్రారంభించిన ఎంపీ

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కాకర్లపహాడ్ గ్రామంలోని దళితవాడలో మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణమ్మ రూ. 2.30లక్షల నిధులతో ఏర్పాటుచేసిన ఐమాక్స్ లైట్లును సోమవారం వర్చువల్ విధానంలో డీకే అరుణమ్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గణేష్ చారి, కాకర్లపాడు బిజెపి సీనియర్ నాయకులు పాశం నరేందర్, పాశం నర్సింలు,పాశం వెంకటేష్, కట్ట బాలకృష్ణయ్య, మల్లెపల్లి సురేష్, నరసింహులు, మాసయ్య, బక్కశ్యామలమ్మ, అర్జున్, నర్సింలు, అధిక సంఖ్యలో బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### - జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ వి రజని




**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి రజని అన్నారు సోమవారం వనపర్తి జిల్లాలోని కొత్తకోట మండల కేంద్రంలోని నివేదిత డిగ్రీ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు తీసుకోవడం వలన మేథోపరమైన ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని తెలియజేశారు. మాదకద్రవ్యాలను విక్రయించడం, కొనుగోలు చేయడం చట్ట వ్యతిరేకమని తెలియజేశారు. గూగుల్ లో నషా ముక్త్ భారత్ సైట్ ను విజిట్ చేసి డ్రగ్స్ తీసుకోము అని ప్రతిజ్ఞ చేయాలి అని సూచించారు. అదేవిధంగా కళాశాలలలో యాంటీ ర్యాగింగ్ కమిటీ ను ఏర్పాటు చేయాలని. కమిటీ సభ్యుల వివరాలను నోటీస్ బోర్డులో ఉంచాలని సూచించారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులతో తమ పిల్లలు ర్యాగింగ్‌కు పాల్పడారని అంగీకార పత్రం తీసుకోవాలని తెలియజేశారు. మోటార్ వెహికల్ యాక్ట్, పోక్సో యాక్ట్, బాల్యవివాహాల నిర్మూలన చట్టం మరియు ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు కార్యక్రమంలో సీనియర్ న్యాయమూర్తి మోహన్ కుమార్, కళాశాల డైరెక్టర్ సూరిబాబు, కళాశాల ప్రధానోపాధ్యాయులు సహదేవుడు, జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ గౌడ్ మరియు విద్యార్థులు, పాల్గొన్నారు.

## అభివృద్ధి మీద లేదు..

(మొదటిపేజీ తరువాయి)



జూరాలకు అప్రోచ్ బ్రిడ్జి కోసం నేను మంత్రిగా ఉండగా ప్రపోజ్ చేసినా నేటికీ కట్టలేదు. రీసెంట్‌గా ఎదో ప్రకటన చేసినట్లున్నారు సంతోషం. ఇరిగేషన్ డిపార్ట్మెంట్‌తోనే ఏ అప్రోచ్ బ్రిడ్జి పూర్తి చేయించాలి. పాలమూరు ఎత్తిపోతల అప్రోచ్ జూరాలనుంచే తీసుకోవాలి. ఎందుకు ఏ దిశగా చర్యలు తీసుకో వడం లేదు. వ్యవసాయ కాలువల్లో తట్టేడు మట్టి తీయలేదు. కళావలన్నీ మీటవేసిన పట్టించుకు నాథుడే లేదు గద్వాల రోడ్డు గతుకుల మాయం అయినా ఈ నేతలకు పట్టదా..? దృష్టి అంతా దోచుడి మీదనే..? ఎక్కడ మనకు మిగులితాయి అన్న యావలో నేతలు వ్యవహారిస్తున్నారు. ఇచ్చిన హామీలు మరిచిపోయి నేను చేసిన పనులను కూడా వారే చేసాము అన్నట్లు బిల్డప్ ఇస్తున్నారు. కొంచమైనా సిగ్గుండాలి కదా, ప్రశ్నించే టోళ్లు లేకనే ఇక్కడున్న నేతలు ఇలా తయారవుతున్నారు. బీజేపీ ఆధ్వర్యంలో ఇకపై ఎక్కడికక్కడ ప్రశ్నిస్తాం. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఇవాళ జిల్లాలోని ప్రజా సమస్యలపై ఈ నిరసన ర్యాలీ చేపట్టాం. ర్యాలీలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. కోర్టుకు నిర్మాణంలో రాజకీయమా..? గద్వాల పట్టాణంలో ఉండాల్సిన కోర్టును రియల్టర్ల కోసం వేరే చోటికి మారుస్తారా కోర్టు అనంతపురం రోడ్డుకు మారిస్తే వాళ్ళ భూముల రేట్లు పెరుగుతాయంట – సిద్ధాంతి కుంట లో ప్రభుత్వ భూమి ఉంటే.. లేదని లైిగేషన్, టెక్నీకల్ సాకులతో రాజకీయం చేస్తున్నారు. లాయర్లను మనోభావాలు గౌరవించాలి పాతగా కోర్టు ఉన్న చోటే కొత్త కోర్టు భవనం నిర్మించి ఇవ్వాలి. స్థానికుల ప్రజలకు కోర్టు అదుబాటులోనుండేలా చూడాలి. ఎక్కడో అడవుల్లో ఉంటే బాధితులు ఇబ్బందులు పడతారు. కాంగ్రెస్ కు సంస్కారానికి నిదర్శనం కాంగ్రెస్ ఈ దేశంలో నీతి మాలిన రాజకీయాలు చేస్తోంది.ఇప్పటికే విదేశాలకు వెలికి రాహుళ గాంధీ ఈదేశాన్ని, ప్రధాని మోడీని తక్కువ చేసి మాట్లాడుతారు.– ఇప్పుడు ఇంకాస్త దిగజారి ప్రధాని మోదీ తల్లి గురించి తప్పుడు కూతలు కూయడం సిగ్గు చేటు ప్రదాని మోదీ తల్లి (మాతృ మూర్తి) గురించి రాహుల్ గాంధీ అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడాన్ని మహిళల అందరి తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు బండల వెంకట రాములు,అక్కల రమాదేవి, మహిళా మోర్చా అధ్యక్షురాలు క్రిష్ణవేణి, రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బండల పద్మావతి, బలిగెరా శివా రెడ్డి, రాజగోపాల్, మహిళ మోర్చా నాయకులు సమత, శోభారాణి,తదితరులు ఉన్నారు.

## బిల్లు ఆమోదం చారిత్రాత్మకం

(మొదటిపేజీ తరువాయి)



కల్పిస్తున్నట్లు తెలిపారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీన్ ముదిరాజ్ మాట్లాడుతూ బీసీల సంక్షేమాన్ని ఆలోచించేది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. బీసీల 42 శాతం రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందడం సంతోషంగా ఉందన్నారు. సమావేశంలో టీజీఎంఎస్సీ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణయాదవ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామారావు. మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, నాయకులు ఎన్పీ వెంకటేశ్, ఆనంద్ గౌడ్, సీజే బెనహర్, గంజి అంజనేయులు, అరవింద్ రెడ్డి సాయిబాబా, పయాజ్, అజమత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

**పాలమూరులో కాంగ్రెస్ నాయకుల సంబరాలు :** బీసీల 42 శాతం రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీలో పాస్ కావడంపై సోమవారం జిల్లా కేంద్రంలో డీసీసీ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. స్థానిక న్యూటౌన్‌లోని మల్లికార్జున్ చౌరస్తాలో బాణాసంచా కాల్చి, స్వీట్లు తినిపించుకున్నారు. ప్లకార్డులను ప్రదర్శించారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, నాయకులు ఎన్పీ.వెంకటేశ్, సీజే బెనహర్, సిరాజ్ ఖాద్రీ, సాయిబాబా, అజ్మత్ అలీ, అవేజ్, షబ్బీర్ అహ్మద్, గంజి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియా రైతులకు వరం

### - పంట దిగుబడి పెంపు, ఖర్చుల తగ్గింపు
### - మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ నాయక్



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** భారత వ్యవసాయరంగంలో రైతులకు నూతన సాంకేతికతగా పరిచయమైన నానో యూరియాపంటల ఉత్పాదకతను పెంచడంలో, వ్యయభా రం తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తోంది. ద్రవ రూపంలో లభ్యమయ్యే ఈ నత్రజని ఎరువు, తక్కువ మోతాదులోనే ఎక్కువ ఫలితాలు ఇస్తుందని మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ నాయక్ తెలియజేశారు. నానో యూరియా కణాల పరిమాణం కేవలం 20–50 నానోమీటర్ల మాత్రమే ఉండటంతో మొక్కలకు వేగంగా శోషణ అవుతుంది. దీన్ని సాధారణ స్ప్రేయర్లతో ఆకులపై పిచికారీ చేస్తారు. 500 మిల్లీలీటర్ల నానో యూరియా సీసా ఒక45 కిలోల యూరియా బస్తాకు సమానమని నిపుణులు పేర్కొంటున్నారు.వివిధపరిశోధనల్లో పంట దిగుబడి సగటున 8 శాతం వరకు పెరిగినట్లు తేలింది. అదేవిధంగా పోషక వినియో గ సామర్థ్యం 80 శాతం వరకు మెరుగుపడుతుంది. దీని వాడకం వల్ల రవాణా, నిల్వ ఖర్చులు గణనీయంగా తగ్గుతాయి. బస్తాలను మోయాల్సిన అవసరం లేకపోవడం రైతులకు శారీరక శ్రమను ఆదా చేస్తుంది.నానో యూరియా వాడకం వల్ల నేల, నీటి కాలుష్యం తగ్గడమే కాకుండా గ్రీన్ హౌస్ వాయువుల ఉద్గారాలను తగ్గించడంలో తోడ్పడుతుంది. దీంతో సుస్థిర వ్యవసాయానికి మేలు జరుగుతుంది. పురుగుమందులు, తెగుళ్ళ మందుల తో చాలావరకు కలిపి వాడవచ్చు. అయితే కలుపు మందులతో కలిపి వాడకపోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.నానో యూరియా మొక్కలకు నిరంతరంగా నత్రజని అందించే “రిజర్వాయర్” లా పనిచేస్తుం ది. దీని వలన మొక్కల్లో క్లోరోఫిల్ ఉత్పత్తి పెరిగి, పంట నాణ్యత, పోషక విలువలు మెరుగుపడతాయి. అయితే పంజాబ్ వ్యవసాయ విశ్వవిద్యాల యం చేసిన అధ్యయ నంలో దీన్ని పూర్తిగా యూరియాకు ప్రత్యామ్నాయంగా వాడితే దిగుబడి, ప్రోటీన్ తగ్గినట్లు ఆందోళనలు వ్యక్తమయ్యాయి. కాబట్టి, నానో యూరియాను అనుబంధంగా వాడటం వల్లే సానుకూల ఫలితాలు వస్తాయని నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుతం నానో డీఏపీ వంటి ఇతర నానో ఎరువులు కూడా అభివృద్ధిలో ఉన్నాయి. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులకు ఇది ఆర్థికపరంగా లాభదాయకం. రైతులు నానో యూరియాను వాడేటప్పుడు వ్యవసాయ నిపుణుల సూచనలు తప్పనిసరిగా తీసుకోవాలని శాస్త్రవేత్తలు పిలుపునిస్తున్నారు.

## దళిత విద్యార్థులకు అందని ద్రాక్షగా మిగిలిన బెస్ట్ అవైలబుల్ స్కూల్స్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లాలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో సెలెక్ట్ కాబడిన విద్యార్థులను ప్రైవేటు యాజమాన్యం అదనంగా ఫీజులు కట్టాలని విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఒత్తిడి చేస్తున్నారు. దళిత విద్యార్థులకు అందరాని విద్యగా బెస్ట్ అవైలబుల్ పథకం మారిందని మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాటేపాగ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ప్రజావాణిలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలలు నడుపుతున్న యాజమాన్యాలు గత మూడు సంవత్సరాల నుండి ప్రభుత్వం నుండి నిధులు రాకపోవడంతో విద్యార్థులకు ఇవ్వవలసిన పుస్తకాలు స్కూలు యూనిఫామ్. షూస్ మొదలగునవి ఇవ్వమని బెస్ట్ అవైలబుల్ స్కూల్లో సెలెక్ట్ అయిన విద్యార్థుల తల్లిదండ్రులను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారు కావున జిల్లాలో ఉన్నటువంటి బెస్ట్ అవైలబుల్ స్కూల్ యాజమాన్యులు దళిత విద్యార్థులకు పుస్తకాలు స్కూలు యూనిఫామ్ షూస్ హాస్టల్ వసతి ఏర్పాటు చేయాలని పిల్లల తల్లిదండ్రులు కోరుచున్నారు ఈ సందర్భంగా ప్రజావాణి లో జాయింట్ కలెక్టర్ గారిని కలిసి వినతిపత్రం అందజేశారు. జాయింట్ కలెక్టర్ గారు మాట్లాడుతూ సమస్యను జఠిలం కాకుండా చూడాలని ఎస్సీ కార్పొరేషన్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ సోషల్ వెల్ఫేర్ గారికి సూచించారు ఈ కార్యక్రమంలో పోతుగంటి చెన్నయ్య మాదిగ జర్నలిస్ట్ ఫోరం వనపర్తి జిల్లా అధ్యక్షుడు తిమ్మనగర్ రాములు మాదిగ జర్నలిస్ట ఫోరం వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించాలి



**కోడేరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తీగలపల్లి గ్రామ రెవెన్యూ శివారులోని పేదల భూములు రిజర్వాయర్‌లో ముంపు కు గురై నష్టపరిహారం డబ్బులు పది సంవత్సరాలనుండి ప్రభుత్వం ఇవ్వక పోవడంతో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మరియు తీగలపల్లి గ్రామ భూ నిర్వాసితుల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు ముఖ్యఅతిథిగా హాజరై దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 70 మంది రైతులు 47, 1/2 ఎకరాల పొలం కోల్పోయి పరిహారం అందక ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగిన అధికారులు ఎందుకు స్పందించడం లేదని దీనికి పూర్తి బాధ్యత ఈ జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు వహించి బాధిత రైతులకు నష్టపరిహారం అందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. తమ హక్కుల రక్షణ కోసం రైతులు రిలే నిరాహార దీక్షలు చేపట్టడానికి ప్రయత్నిస్తే పోలీసుల ద్వారా బెదిరించడానికి అధికార పార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని ఆయన ఆరోపించారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూబాధితులకు ఎకరాకు 60 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు లేదంటే భూమికి భూమి ఇవ్వాలని అన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికా రులు, అధికార పార్టీ నాయకులు స్పందించి భూ నిర్వాసిత రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించడానికి తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి పి నరసింహ, అధ్యక్షులు చింతం ఆంజనేయులు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఐకెపి మహిళా సంఘాలలో కొత్త సీసీల బాధ్యతల స్వీకరణ



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** సాధారణ బదిలీల్లో భాగంగా కొత్తగా నియమితులైన సీసీలు మండల ఏపీఎం బాలచంద్రయ్య ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని వివిధ క్లస్టర్లకు వారిని కేటాయించారు. పెనిమెల్ల క్లస్టర్‌కు కె. శ్రీనివాస్ (8790990871), వెల్టూరు క్లస్టర్‌కు జి. భాస్కర్ (8790990878), పెద్దాపూర్ క్లస్టర్‌కు ఎస్. పద్మావతి (9573933122), కంసానిపల్లి క్లస్టర్‌కు కె. రాజు (8790990675)లు కొత్త సీసీలుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఏపీఎం బాలచంద్రయ్య మాట్లాడుతూ కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సీసీలు మహిళా సంఘాల అభివృద్ధి కోసం అంకితభావంతో పని చేయాలని కోరారు.

## తపస్ ఆధ్వర్యంలో మన పాఠశాల-మన ఆత్మగౌరవం



**గుండుమాల్ మేజర్ న్యూస్ :** మండలంలోని గుండుమాల్ భోగారాం బాలభద్రయ పల్లి హన్మనుపల్లి కొమ్మూర్ భక్తిమల్ల పాఠశాలల ఆవరణల్లో జాతీయ స్థాయి నాయకుల పిలుపు మేరకు దాని అనుబంధ సంస్థ తపస్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రార్థన సమయంలో మన పాఠశాల మన ఆత్మగౌరవం ప్రతిజ్ఞ నిర్వహించారు. ప్రతిజ్ఞ అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులుపాఠశాల పట్ల వహించాల్సిన బాధ్యతలను గుర్తు చేశారు. పాఠశాలలను ఆదర్శవంతంగా తయారు చేయడంలో అందరం కృషి చేయాలని జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లికార్జున్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాఘవేందర్ కార్యదర్శి ఆనంతయ్య భోగారాం వినోదకుమారి గిరిజ ఉపాధ్యాయులు ఇస్వయ్య ఖలీద్ రేణుక భాను కుమారి గౌరీదేవి జ్యోతి నవిత నర్సిములు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# 2029 ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని బంగాళాఖాతంలో కలిపేస్తారు

### - బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు



**వనపర్తిటౌన్ మేజర్‌న్యూస్:** విశ్వనాయకుడు,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాతృమూర్తి పై రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల అధ్యక్షులు సంద వెంకటేష్ ఆధ్వర్యంలో చివర గుంటుపల్లి గ్రామంలో నిరసన వ్యక్తం చేసి రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు మాట్లాడుతూ సోనియా గాంధీ రాహుల్ గాంధీల సారధ్యంలో కాంగ్రెస్ కేవలం మూడు రాష్ట్రాలకు పరిమితమైందని పతనానికి కూతవేటు దూరంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని లేపడానికి జాకీలుపెట్టిన లేవలేని పరిస్థితి కల్పించిన రాహుల్ గాంధీ సోనియా గాంధీ ప్రజాక్షేత్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఎదుర్కొనే దమ్ము ధైర్యం లేక రోజు ఒక కొత్త నాటకంతో మోడీని అప్రతిష్ట పాలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని అందులో భాగంగానే 2023 పార్లమెంటు ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందంటూ కొత్త నాటకానికి తెర తీసి బీహార్లో పాదయాత్ర చేస్తూ మోడీ మాతృమూర్తి పై అనుచిత వ్యాఖ్యలను బిజెపి తీవ్రంగా ఖండిస్తుందని జరిగిన పొరపాటును సరిదిద్దుకొని రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని 13 ఏళ్లు ముఖ్యమంత్రిగా 11 ఏళ్లు ప్రధానమంత్రిగా ఒక్క అవినీతి మరక లేకుండా నిస్వార్థ ప్రజా సేవ చేస్తున్న నరేంద్ర మోడీ ని అప్రతిష్ట చేయడానికి ప్రయత్నం చేస్తే 140 కోట్ల ప్రజలు నమ్మే పరిస్థితి లేదని 2029 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ఉన్న మూడు రాష్ట్రాలు ఊడబీకి పార్టీని బంగాళాఖాతంలో కలపడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు మండల అధ్యక్షులు సంద వెంకటేష్ ప్రధాన కార్యదర్శి వాకిటి సుదర్శన్ మాజీ ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు మండల నాయకులు వాకిటి నిలేందర్ లక్ష్మీకాంతరెడ్డి జైపాల్ రెడ్డి చిన్నయ్య యాదవ్ గుట్టకాడి అంజి మేడమోని కుమార్ కార్తీక్ అనిల్ శివ కరుణాకర్ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి వైద్య సేవలు అందించాలి

### - మాత శిశు సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి
### - జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్

**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** వర్షాకాలం దృష్ట్యా గిరిజన ప్రాంతాల్లోని ప్రజలకు సంచార వైద్య వాహన సేవలు అందుబాటులో ఉండాలని ముఖ్యంగా మాత శిశు సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్ తెలిపారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో పీఎం జన్మన్ సంచార వైద్య వాహన వైద్య అధికారులకు మరియుఇతర సిబ్బందికి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె రవికుమార్ మాట్లాడుతూ వర్షాకాలంలో గిరిజన ప్రాంతాలకు వెళ్ళే రోడ్లు కట్ అయ్యి రవాణాకు ఇబ్బంది అవుతుంది, కావున గర్భవతులను ప్రసవ తేదికంటే పదిరోజుల ముందుగా అచ్చంపేట ప్రాంతీయ ఆసుపత్రిలో గల బర్త్ వెయిటింగ్ హోమ్‌లో ముందస్తుగా చేర్చాలని తెలియజేశారు. చిన్నారుల టీకా కరణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలియజేశారు. క్రమం తప్పకుండా ఫీవర్ సర్వే నిర్వహించాలని, అవసరమైన వారికి రక్త నమూనాలను సేకరించి టీడయాగ్నొస్టిక్ హబ్‌కు పంపాలని వైద్యాధికారులకు సూచించారు. ముఖ్యంగా దోమకాటు వ్యాధుల, కలుషితమైన నీరు, ఆహారం ద్వారా వ్యాపించే వ్యాధులు నివారణ పై అవగాహన కార్యక్రమాలు



నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మణ్, అచ్చంపేట డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ తారసింగ్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి రాజగోపాల చారి, డిపిఎంఓ మధుమోహన్, ఏఎస్ఓ మల్లికార్జున్, వైద్యాధికారులు, నర్సింగ్ అధికారులు, ల్యాబ్ టెక్నీషియన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు సాధించిన ఫలితాలతోనే గౌరవం

### - వందేమాతరం ఫౌండేషన్ ఫౌండర్ రవీందర్




**పాలమూరు మేజర్‌న్యూస్:** విద్యార్థులు సాధించే ఉత్తమ ఫలితాలే పాఠశాలలు, ఉపాధ్యాయుల పట్ల గౌరవం పెరుగుతుందని వందేమాతరం ఫౌండేషన్ ఫౌండర్ రవీందర్ అన్నారు మహబూబ్నగర్ ఫస్ట్ కార్యాలయంలో సోమవారం జరిగిన శత శాతం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే ఎన్ఎమ్ శ్రీనివాస్ రెడ్డి విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని విద్యావేత్తగా సామాజిక స్పృహతో సమాజం బాబు కోసం ప్రయత్నిస్తున్నారని తెలిపారు తరగతిగదిలో విద్యార్థుల భవిష్యత్తును నిర్మించడం జరుగుతున్నందున విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఉత్తమ ఫలితాలు సాధించాలని తపనతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గణితం, సైన్సు, బయాలజీ, సోషల్ స్టడీస్ సబ్జెక్టు అవగాహన సదస్సులో 28 ప్రభుత్వ పాఠశాల నుండి 130 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డీఈవో ఆదేశాల మేరకు 10వ తరగతికి ప్రత్యేక తరగతులు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో డి యు ఆదేశాల మేరకు సంవత్సరం సెప్టెంబర్ మొదటి నుంచి ప్రత్యేక తరగతులు ప్రారంభించడం జరిగింది.గత సంవత్సరము 10వ తరగతి ఫలితాలను, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను, గ్రామీణ ప్రాంత పరిస్థితిని, ఎస్ఏ 1 పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ఈ విద్యా సంవత్సరము 10వ తరగతి లో మెరుగైన ఫలితాలు సాధించాలని,వత్తిడి లేకుండా ముందునుండే రెగ్యులర్ తరగతుల తోపాటు,ఒక ప్రణాళిక ప్రకారం చదువు లో వెనక విద్యార్థుల ను గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించి 100% ఉత్తీర్ణత లక్ష్యముగా విద్యా శాఖ ప్రత్యేక తరగతులు ప్రారంభించినది. జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి తెలిపారు.

## ఘనంగా కేజీబీవీ గణనాథుని నిమజ్జనం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:**వినాయక చవితి వేడుకలలో భాగంగా మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో (కేజీబీవీ)విద్యార్థినులు సోమవారం ప్రిన్సిపాల్ మాధవి ఆధ్వర్యంలో గణనాథునికి ఘనంగా వీడ్కోలు పలికి నిమజ్జనం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థినీలు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆటపాటలతో,నృత్యాలతో,కేరింతలతో,కోలాహలంగా పాఠశాల ప్రధానద్వారం వరకు ఊరేగించి,మండల కేంద్రానికి చెందిన వ్యక్తులకు లంబోదరుని అందించగా,వారు మండల కేంద్రంలోని పోచమ్మ కుంటలో నిమజ్జనం చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన-బోధనేతర సిబ్బంది విద్యార్థినీలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ముదిరాజ్ మహాసభ యువజన జిల్లా అధ్యక్షుడిగా చందు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ముదిరాజ్ మహాసభ యువజన జిల్లా అధ్యక్షుడిగా చందు ముదిరాజ్ నియమితులయ్యారు. సోమవారం ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం బండా ప్రకాష్ మాట్లాడుతూ నిజాయితీ, కష్టపడేతత్వం ఉన్న వ్యక్తి చందు ముదిరాజ్‌ని జిల్లా అధ్యక్షుడిగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా నూతన యువజన అధ్యక్షుడిగా నియమితులైన చందు ముదిరాజ్ మాట్లాడుతూ ఆర్థికంగా, రాజకీయంగా వెనకబడిన ముదిరాజ్ జాతిని, యువతని చైతన్యపరిచేందుకు శాయశక్తుల ప్రయత్నిస్తా న్నారు, ముదిరాజ్ కులబంధువుల సమస్యలపై పోరాడుతానని చందు ముదిరాజ్ తెలిపారు, ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్ద విజయ్ కుమార్ ముదిరాజ్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ ముదిరాజ్, ప్రకాష్ ముదిరాజ్, ఫిషరీస్ డైరెక్టర్ భాను చందర్ ముదిరాజ్, శేఖర్ ముదిరాజ్, పుట్ట వెంకటయ్య ముదిరాజ్, రామస్వామి ముదిరాజ్, జంగయ్య ముదిరాజ్,పరమేష్ ముదిరాజ్, చంద్ర శేఖర్ ముదిరాజ్, సాయి ముదిరాజ్, శివ ముదిరాజ్,మణి ముదిరాజ్, శ్రీకాంత్ ముదిరాజ్, శివ సాయి ముదిరాజ్, వినయ్ తదితరులు ఉన్నారు.

## ఆత్మకూరు పట్టణంలో గణపతి నిమర్జనం కొరకై చెరువు పరిశీలన చేసిన నాయకులు



**ఆత్మకూరు మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో తేదీ: 4-9-2025 రోజు గణపతి నిమజ్జనం కొరకై చెరువు కట్టమీద నిమర్జనం చేయడానికి స్థల పరిశీలన చేస్తున్న శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ కమిటీ చైర్మన్ ఎం శ్రీధర్ గౌడ్ రమాకాంత్ ఎస్సై నరేందర్ మున్సిపల్ కమిషనర్ శశిధర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ నల్గొండ శీను బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ బిజెపి నాయకులు మండ్ల సూరి బోరెల్లి రాము కాంగ్రెస్ నాయకులు నాగేశ్వరరావు గడ్డమీద అశోక్ గాలి పంపు శీను రామకృష్ణ మరియు ఆత్మకూర్ పట్టణ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# త్రాగునీటి సమస్యను పరిష్కరించాలి

### - బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య

**మక్తల్ మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీలో త్రాగునీటి సమస్య పరిష్కరించాలని బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య అన్నారు.భారతీయ జనతా పార్టీ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో త్రాగునీటి సమస్యపై విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు బి కొండయ్య మాట్లాడుతూ కేంద్రప్రభుత్వము నిదుల ద్వారా అమృత్ 2.0 స్కీం ద్వారా మక్తల్ పట్టణానికి 15 కోట్ల 28 లక్షల రూపాయల తో 14 లక్షల కెపాసిటీ గల ట్యాంకులను, దాదాపు 28 కిలోమీటర్ల పైపులైన్లను మంజూరు చేయడం జరిగిందని.ఈ పనులను పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ ప్రారంభించి ఏడు నెలలు కావస్తున్నా ఇంతవరకు నాలుగు లక్షల కెపాసిటీ గల రెండు ట్యాంకుల పనులు మాత్రమే ప్రారంభమైనవి. ఆరు లక్షల లీటర్ల ట్యాంకు నిర్మాణానికి స్థల సేకరణ చేయకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రారంభించిన పనులు కూడా నత్తనడకలో సాగుతున్నాయి. దీనికి తోడు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కూడా కనబడుతున్నదని తెలిపారు. మక్తల్ మున్సిపాలిటీలో గత నాలుగు నెలలుగా 15 నుంచి 20 రోజులకు ఒకసారి నీళ్లు వస్తున్నాయి. ఈ విషయాన్ని స్థానిక బిజెపి నాయకులు అధికారుల దృష్టికి తీసుకువెళ్తే మరికల్ దగ్గర పైప్ లైన్ పగిలిపోయింది అని పైకెళ్ళి నీరు రాకపోతే మేము ఏమీ చేయలేము అని అధికారులు చేతులు ఎత్తుతున్నారని అన్నారు. మిషన్ భగీరథ అధికారులు, మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యానికి ప్రజలు త్రాగునీటి కష్టాలు ఎదుర్కొంటు న్నారు. మిషన్ భగీరథ అధికారులు చిన్నచిన్న సాంకేతిక సమస్యలను ఎత్తిచూపుతూ వారాల తరబడి మరమ్మతులు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మక్తల్ మున్సిపాలిటీకి త్రాగునీటి కోసం ఏర్పాటుచేసిన మిషన్ భగీరథ పైపులు ఏదైనా సమస్యలు ఏర్పడినా కూడా మక్తల్ సత్యసాయి పైప్ లైన్ ద్వారా మక్తల్ లో ఉన్నటువంటి ట్యాంకులకు నింపి నిరంతరంగా పట్టణ ప్రజలకు త్రాగునీరు సరఫరా చేసే అవకాశం ఉన్న ఆ విధంగా



అధికారులు ఆలోచన చేయకుండా ఉండడం శోచనీయం అని పది రోజుల్లోపు సమస్యలను అధికారులు పరిష్కరించకపోతే రాబోయే కాలంలో బిజెపి అర్బన్ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని, తహసీల్దార్ కార్యాలయాన్ని దిగ్బంధిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అర్బన్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, జిల్లా నాయకులు దేవరింటి నరసింహారెడ్డి, మాజీ కౌన్సిలర్ బీరాల సత్యనారాయణ, కొండయ్య, సుకన్య శేఖర్, బుగ్గప్ప సూర్య ఆంజనేయులు, రాజశేఖర్, రేణుక నరసింహ, పట్టణ ప్రధాన కార్యదర్శి నరేందర్, కురువలింగం, టప్పఅశోక్, మండల నాయకులు విద్యాసాగర్, శివరాములు, రంకుల ఆంజనేయులు, రాకేష్, బ్యాటరీ రాజు, రాజు గౌడ్, శ్రీధర్ బూత్ అధ్యక్షులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఓపిఎస్ పునరుద్ధరణ కోసం అలుపెరుగని పోరాటం

### - తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ రాజీవ్ రెడ్డి

**పాలమూరు మేజర్ న్యూస్:** ఉద్యోగులకు తీవ్రం నష్టం కలిగించే సీపీఎస్ లో రద్దుచేసి ఓపిఎస్ పునరుద్ధరణ జరిగే వరకు అలుపెరుగని పోరాటం చేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ రాజీవ్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా సోమవారం కలెక్టరేట్ ఎదురుగా జరిగిన నిరసన ధర్నాలో టీఎన్జీవో, ఎస్‌టియు, టిఎస్‌యుటిఎఫ్, టిపిసి ఏ,టిటియు సంఘాల ప్రతినిధులతో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేయాలని, ఓపిఎస్ అమలు చేయాలని దశలవారీగా ఆందోళన చేస్తున్న ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. గతటిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగులను మోసం చేసిందని, ఓపిఎస్ అమలు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ హామీ ఇస్తే ఉద్యోగులు కాంగ్రెస్కు మద్దతు తెలిపారని గుర్తుచేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ఉద్యోగుల సమస్యలపై తిరిగి పోరాడాల్సిన దుస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఓపిఎస్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ ప్రతినిధులు చంద్ర నాయక్, కృష్ణమోహన్, నందకిషోర్, రాజేష్,




శ్యాంసుందర్ రెడ్డి,వెంకట్రావు, యుగేందర్ నాయుడు,దివ్య కృష్ణ కాంత్,ప్రియాంక, మధుసూదన్,దేవేందర్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు వెంకటేష్, రవికుమార్, నారాయణ, పెన్షన్ల సంఘం నాయకులు రాందాస్, కిష్టయ్య, సాయిల్ గౌడు,అంజయ్య పాల్గొన్నారు.

# బ్యాంకు సేవలపై కళాజాత ప్రదర్శనతో అవగాహన

**లింగాల, మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని సురాపూర్ గ్రామంలో సోమవారం సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్వచ్ఛంద సంస్థ లింగాల ఆర్థిక అక్షరాస్యత కేంద్రం వారి ఆధ్వర్యంలో కర్నూల్ నారాయణ బృందం వారు బ్యాంకు సేవలు, పథకాలపై కళాజాత నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రజలు డబ్బుపొదుపు చేసుకోవడానికి బడ్జెట్ను రూపొందించుకో వాలని సూచించారు. అనవసరమైన ఖర్చులను తగ్గించి అవసరమైన వాటికే ఖర్చు చేసి మిగతా డబ్బులను భవిష్యత్తుకు ఉపయోగపడేలా పొదుపు చేసుకోవాలని అన్నారు. ప్రైవేటు సంస్థ, వ్యక్తుల నుంచి అప్పు తీసుకుంటే అధిక వడ్డీ వసూలు చేస్తారని అప్పు తీసుకున్న సభ్యులకు కుటుంబ సభ్యులకు ఆర్థికంగా నష్టం కలుగుతుందని ఇతర విషయాలపై అవగాహన కల్పించారు. బ్యాంకులు అందించే సేవింగ్స్ రుణ సదుపాయాలను భీమా సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలపడాలని తెలిపారు. అలాగే సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సెల్ఫోన్ వాడకంపై అవగాహన లేని వ్యక్తుల బ్యాంక్ ఖాతాలో ఉన్న డబ్బులను సైబర్ నేరగాళ్లు దోచుకుంటున్నారని వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితో పంచుకోకూడదని సూచించారు. అలాగే 18 నుంచి 70 సంవత్సరాల మధ్య వయసు ఉన్నవాళ్లు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకంలో చేరి సంవత్సరానికి 20 రూపాలు చెల్లిస్తే ప్రమాద బీమా రెండు లక్షల వరకు




పొందవచ్చు అన్నారు. అలాగే 18 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకంలో 436 రూపాయలు చెల్లిస్తే సాధారణ మరణం సంభవించిన రెండు లక్షల వరకు భీమా పొందవచ్చని సూచించారు. అలాగే ఆడపిల్లల కోసం సుకన్య సమృద్ధి యోజన పథకం, రైతులకు అటల్ పెన్షన్ యోజన పథకం తదితర పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ లింగాల ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు ఎండి మన్సూర్, జె రూపేష్, ఎస్ శ్రీశైలం, బ్యాంకు సిబ్బంది మురళి, చెన్నయ్య, గ్రామ పెద్దలు విష్ణు, గబ్రు, వెంకటేష్, హరిలాల్, చంద్రయ్య, నిరంజన్, సక్రు, తదితరులు ఉన్నారు.

## నానో యూరియా పై రైతులకు అవగాహన



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సోమేశ్వరబండ గ్రామంలో వివిధ పంటలలో నానో యూరియా వాడే విధానం నానో యూరియా ఉపయోగాల గురించి రైతులకు ఏఈఓ చందన వివరించారు. నానో యూరియా పంటలకు అవసరమైన నత్రజనిని సమర్ధవంతంగా అందించడం ద్వారా, పంట దిగుబడిని పెంచడంలో, పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడంలో సహాయపడుతుందనీ గుళికల రూపంలో ఉన్న యూరియాతో పోలిస్తే ద్రవ రూపంలో ఉన్న నానో యూరియా చాలా తక్కువ మోతాదులో తక్కువ ధరకే ఎక్కువ ప్రయోజనాలను అందిస్తుందనీ అన్నారు.వ్యవసాయాన్ని స్థిరంగా, లాభదాయకంగా మారుస్తుందనీ అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా భక్తితో ఉత్సవాలు జరుపుకోవాలి : గణేష్ ఉత్సవ సమితి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా భక్తితో జరుపుకోవాలని పట్టణ గణేష్ఉత్సవ సమితి సభ్యులుసూచించారు. సోమవారం నారాయణపేట పట్టణంలోని గణేష్ నగర్ మంటపంలో ప్రతిష్టించిన వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఉత్సవాలను భక్తి శ్రద్ధల తో ఎవరికి ఆటంకం లేకుండా జరుపుకోవాలనికోరారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబించారు. పూజ, అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజ లు నిర్వహించి తీర్థ ప్రసాదా లు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి కార్యదర్శి మిర్చి వెంకటయ్య,ఆర్ ఎస్ ఎస్ సంఘ్ చాలక్ డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి,సభ్యులు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ,పట్టణ అధ్య క్షుడు పి.వినోద్ కుమార్ ,నిర్వాహకులు డి.మల్లేష్, సత్యనారాయణ రెడ్డి,పల్ల వెంకట్ రాములు,వి ఎచ్ పి,భజరంగ్ దళ్ నాయకులు పాల్గొన్నారు.

## మన పాఠశాల - మన ఆత్మగౌరవం



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం పెద్ద చింతకుంట గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రార్ధన సమయంలో మన పాఠశాల మన ఆత్మగౌరవం ప్రతిజ్ఞ పాఠశాల విద్యార్థులతో నిర్వహించడం జరిగింది. ఇట్టి ప్రతిజ్ఞ అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల పట్ల వహించాల్సిన బాధ్యతలను గుర్తు చేశారు. పాఠశాలలను ఆదర్శవంతంగా తయారు చేయడంలో అందరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంజయ్య. ఆనంద్. కృష్ణయ్య. కిషన్. అనంతయ్య. రజిని. జ్యోతి. స్వప్న విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథునికి పూజలు నిర్వహించిన కలెక్టర్



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** నాల్గవతరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ మండపం వద్ద సోమవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ప్రజావాణి కార్యక్రమంనకు దరఖాస్తులు సమర్పించడానికి వచ్చిన ప్రజలకు, కలెక్టర్ కార్యాలయ అధికారులకు, ఉద్యోగులకు వడ్డించి అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, నాల్గవ తరగతి సంఘం ఉద్యోగుల సంఘం అద్యక్షులు నరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పిడ్డెంపల్లి గ్రామానికి వెంటనే తారు రోడ్డు వేయాలి : గ్రామస్థులు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పిడ్డెంపల్లి గ్రామానికి ఆర్ అండ్ బి రోడ్డునుండి గ్రామానికి ఉన్న పిడబ్ల్యు రోడ్డు వర్షాల కారణంగా మనుషులకు సైతం నడవడానికి రాలేనంతంగా పాడయిన రోడ్డు ను వెంటనే బిటిరోడ్డుగా మార్చాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్ డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా సిపిఎం బృందం మహేష్ కుమార్,జోషి లు గ్రామస్తులతో కలిసి రోడ్డును పరిశీలన చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడుస్తున్న గ్రామానికి తారు రోడ్డు లేక పోవడం సిగ్గుచేటన్నారు.ప్రభుత్వాలు మారిన గ్రామానికి ఉన్న రోడ్డుకు మోక్షం రావడం లేదన్నారు. ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు ఓట్ల అవసరాలకోసం రోడ్లు వేస్తామని హామీనిచ్చి ఎన్నికలయ్యాక ప్రజలను మోసం చేయడం జరుగుతుందన్నారు. గతంలో పదిసంవత్సరాలుగా అధికారంలో ఉన్న టిఆర్ఎస్‌పార్టీ ఎంమ్మెల్యే గ్రామ ప్రజలను ఓట్లు వేసుకొని మోసం చేశారన్నారు.2023 ఎన్నికల సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి గెలిచిన వెంబడే రోడ్డు వేస్తామని ప్రజలకు హామీనిచ్చారని వారు మాటనిలుపుకోవాలని కోరారు.భారీ వర్షాల కారణంగా రోడ్డు పూర్తిగా పాడై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.కనీసం ఆటోలో వెళ్లడానికి కూడా రావడం లేదన్నారు, గ్రామానికి వచ్చే బస్ కూడా రావడం లేదని, ప్రజలు ఆసుపత్రికి వెళ్ళాలంటే మధ్యలో ఏమౌతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు.గర్భావతి మహిళలు మాత్రం ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఆసుపత్రికి వెళ్తున్నారని అన్నారు.ప్రజల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తాత్కాలికంగా గుంతలకు మట్టి వేసి వెంటనే తారు రోడ్డు మంజూరు చేసి రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయానికి వెళ్లి సూపరిండెంట్ కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మహేద్ కుమార్ గౌడ్, జోషి,బాల్ రాజ్, మహేష్, వెంకటప్ప, నగేష్, హన్మంతు, హరిజన్ వెంకటప్ప, శాను, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## మండపాల వద్ద ఆధ్యాత్మికత భక్తి భావాన్ని పెంచేందుకే కార్యక్రమాలు



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆయా గ్రామాలలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి.మండల కేంద్రంలోని 8వార్డులో గల బాలగంగాధర్ తిలక్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం జిల్లాస్థాయి భజన పోటీలను నిర్వహించారు. వినాయక మండపం ముందు ఆయా గ్రామాల నుంచి వచ్చిన భజనపరులు ఆలపించిన భజన కీర్తనలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.జిల్లాలోని 23 గ్రామాల నుంచి భజన బృందాలు పాల్గొని భజన కీర్తనలు ఆలపించారు. ఒకరి మించి ఒకరు భజనకీర్తన ఆలాపిస్తూ భక్తి భావాన్ని పెంపొందించారు.వినాయక మండపాల వద్ద ఆధ్యాత్మికతను పెంచేందుకు ఇలాంటి భక్తి భావాన్ని పెంపొందించే కార్యక్రమాలు నేటి యువతకు ఎంతో మార్గదర్శకమని భక్తజనం చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం వినాయక మండపాల వద్ద రికార్డు డ్యాన్సులకు యువత అవకాశం ఇవ్వకుండా ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని హిందూ సంఘాలు కోరుతున్నాయి.ఏది ఏమైనప్పటికీ బాలగంగాధర్ తిలక్ యూత్ మంచి ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని ఎంచుకొని జిల్లా స్థాయి భజన పోటీలు నిర్వహించడం మండల ప్రజలు హర్షిస్తున్నారు. ఈ భజన పోటీలో గెలుపొందిన భజన బృందాలకు నగదు బహుమతులను అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు.

## ఎల్ఐసి సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి - సీనియర్ బ్రాంచ్ మేనేజర్ మధు కుమార్





**పాలమూరు మేజర్ న్యూస్:** ప్రజల పొదుపు సొమ్ముకు పూర్తి భద్రత కల్పిస్తూ, ప్రభుత్వాల అభివృద్ధి పనులకు ఎంతో తోడ్పాటు అందిస్తు దేశ అభివృద్ధికి పాటుపడుతున్న ప్రభుత్వ భీమా రంగ సంస్థ ఎల్ఐసి సేవలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉద్యోగులు, ఎజెంట్ల పై ఉందని ఎల్ ఐ సీ మహబూబ్ నగర్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ మధు కుమార్ అన్నారు. ఎల్ఐసి 69వ ఆవిర్భావ వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఆ సంస్థ కార్యాలయంలో ఎల్ఐసి ఉద్యోగులు సిబ్బంది ఏజెంట్లతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 40 కోట్ల పైగా పాలసీదారులు కలిగిన అత్యంత పటిష్టమైన , అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ ఎల్ఐసి అని, మారుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పాలసీదారులకు అనువైన పాలసీలను ముందుకు తీసుకొస్తుందని, క్లైమ్ సెటిల్మెంట్ లో మొదటి స్థానంలో నిలిచిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మొదటి కస్టమర్, సీనియర్ ఉద్యోగి, సీనియర్ ఏజెంటు, క్రీడారంగంలో ప్రతిభ చాటిన ఉద్యోగులను అభినందిస్తూ సన్మానించారు. రైల్వే స్టేషన్, బస్టాండ్ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్, కృష్ణ ప్రసాద్, ఏడీయం శ్రీధర్ బాబు, డివోలు దేవరాజు సంగమేశ్వర్ మధుసూదన్ రెడ్డి శ్యాంసుందర్, వి రాజేశ్వర్ కరుణాకర్ గౌడ్, సత్యనారాయణ, సాయిబాబా, పరిపాలన అధికారులు లక్ష్మణ్, సుగుణ కుమారి, సుభాష్, మానస, విక్రం రెడ్డి, ఏజెంట్ల సంఘం అధ్యక్ష కార్యదర్శులు హనుమంత రెడ్డి,బసిరెడ్డి, కోశాధికారి రాములు పాల్గొన్నారు.

## భారీ వర్షాల కారణంగానే సర్వేకు వెళ్లలేదు నాపై తప్పుడు ఆరోపణలు చేయడం సరైనది కాదు

### - తహసిల్దార్ జెకె మోహన్ కు వివరణ ఇచ్చిన మదనపురం సర్వేయర్ సుచరిత

**మదనాపురం మేజర్ న్యూస్:** కోన్నూరు గ్రామ శివారులోని 402 సర్వే కొలతల గురించి వెంకటేశ్వర్లు తండ్రి గంగన్న మీసేవ ద్వారా 7/8/2025 నాడు అర్జీ చేసినారు ఇట్టి అర్జీని నేను పరిశీలించి 30/8/2025 నాడు కొలతలు చేయుటకు నోటీసులు పంపగా 29/8/2025 నాటినుండి విపరీతమైన జలుబు జ్వరంతో బాధపడుతున్నాను. అర్జీ దారి కొలతల కోసం అర్జీ చేసిన సర్వేనెంబర్ 402 మోకాపై వెళ్ళుటకు భారీ వర్షాలతో మదనాపు రం ఊక చెట్టు వాగు ఉధృత వలన కొన్నూరు వెళ్ళుటకు రాకపోకలు బంద్ అయ్యాయి వాతావరణం అనుకూలించిన తర్వాత రెండు మూడు రోజుల్లో కొలతలు చేస్తానని చెప్పిన వినకుండా నామీద తప్పుడు ఆరోపణలతో వెంకటేశ్వర్లు అనే అర్జీదారు ఎస్పీ కలెక్టర్ ఆఫీసులో నాపై ఫిర్యాదు చేశారు. అర్జీదారు చెప్పిన వినని కారణంగా నేను జ్వరంలో కూడా కొలతలు చేయడానికి సిద్ధంగా ఉన్నాను కానీ మోకపై వరి పంట ఉన్నది కావున కొలతలు చేయుటకు వీలుపడదు అని తెలిపాను అర్జీ దారు కూడా వరి పంట ఉన్నదని తెలిసి కూడా ఎలాగైనా కొలతలు చేయాలని ఇబ్బందికి గురిచేశాడు మహిళా ఉద్యోగిని అయినా నన్ను గర్భవతిని చూడకుండా తన అనుకూల మైన వ్యక్తులను కొలతల కోసం అర్జీ చేయని వ్యక్తులను తహసిల్దార్ కార్యాలయం ముందు ఫోటోలు తీసుకుని నాపై అసత్యాలు ప్రచారం చేస్తూ నన్ను మనోవే దనకు గురి చేశాడు. వెంకటేశ్వర్లు అనే అర్జీదారు నాపై ఉద్దేశపూర్వకంగానే ఎస్పీ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు నేను సర్వే చేయడం లేదని వారి ఆదేశాలను బేకాతారు చేశానని అసత్యాలు ప్రచారం చేశారు. కావున నాపై తప్పుడు ప్రచారం చేసిన వెంకటేశ్వర్లు మన్యం మాజీ ఎంపీటీసీ, కృష్ణయ్య, మొగిలన్న, ఆంజనేయులుపై పరువు నష్ట దావా కింద చర్యలు తీసుకోవాలని సుచరిత కోరారు.

## పదవి విరమణ పొందిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దంపతులను సన్మానించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణం 30 వ వార్డుకి చెందిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బండారు శ్రీనివాసులు పదవి విరమణ పొందిన సందర్భంగా ఆయన భార్య లక్ష్మీ ప్రసన్న దంపతులను ఇంటికి వెళ్లి సన్మానించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అనంతరం కుటుంబ సభ్యులతో అందరితో కలిసి మెలిసి సంతోషంగా ఉండాలని ముచ్చటించారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, రైతు సమితి అధ్యక్షులు నరసింహా, నాయకులు రవి ప్రకాష్ రెడ్డి, శేఖర్, చిట్యాల రాము ,స్వామి సురేందర్ రెడ్డి, పాపన్న, నరసింహ, శ్రీనివాస్ రెడ్డి ,ఎల్ల గౌడ్, మురళి గౌడ్ గోపాల్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, బాల్ రెడ్డి , కుమ్మరి సత్తి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ 42% రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం

### మండల సమన్వయ కమిటీ కోఆర్డినేటర్ చుక్క మహేష్ కుమార్



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండల కేంద్రంలో దేవరకద్ర శాసన సభ్యులు మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారం సమన్వయ కమిటీ కో-ఆర్డినేటర్ సుక్క మహేష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య నాయకులు పాల్గొని ఇందిరా గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి బాణాచరణ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా బీసీలకు 42% రిజర్వేషన్ సవరణ బిల్లులకు ఆమోదానికి సంచలన నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వనికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఏ ప్రభుత్వం చేయలేనిది ప్రజాప్రభుత్వం చేసిందని తెలంగాణ స్థానిక సంస్థలో వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేది కీలక సవరణ బిల్లుకు రాష్ట్రఅసెంబ్లీ ఆమోదం తెలిపిందని తెలంగాణ మున్సిపాలిటీ తెలంగాణ పంచాయతీ రాజ్ (మూడవ సవరణ) బిల్లు 2025 ఈరెండు బిల్లులు సభ వాయిస్ ఓటు ద్వారా అమోదించారాని స్థానిక సంస్థలో మొత్తం రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని తొలగించి బీసీలకు 42 శాతం కల్పించడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని అన్నారు. బిఆర్ఎస్ హయంలో చేసిన పంచాయతీ రాజ్ చట్టం 2018 మున్సిపాలిటీ చట్టం 2019 వల్లే రిజర్వేషన్లు 50 శాతానికి మించలేని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసేవిషయంలో కాంగ్రెస్ పార్టీ మాత్రమే ముందుంటుందని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రంలో మండలంలోని ముఖ్య నాయకులు మరియు వివిధ గ్రామాల అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

### జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల అవకతవకలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

### -ఖనపూర్ పిల్డు అసిస్టెంట్, సెక్రటరీ బిపిఏంలను తొలగించి శిక్ష విధించాలి



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా మక్తల్ మండలం ఖానాపూర్ గ్రామంలో జాతీయ గ్రా మీం ణ ఉ పా ధి వ ను ల్లో అవకతవకలు జరిగాయని పనికివెళ్లని వాళ్ళ పేర్లు వేసి హాజరు వేసుకున్నారని గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్‌ను పంచాయతీ సెక్రెటరీను బిపిఎంను సస్పెండ్ చేయాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు యువకులు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో గ్రామంలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతీ సెక్రెటరీ, బిపిఎం కుమ్మకై వాళ్ళ ఇష్టానుసారుగా హాజరు వేసుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని అదేవిధంగా పనికి వెళ్లలేని వారి పైన కూడా హాజరు వేసుకొని డబ్బులు తిన్నారని గ్రామస్తులు వాపోయారు వీరిపై విచారణ జరిపి చట్టరిత చర్యలు తీసుకోవాలని. గ్రామస్థులు కలెక్టర్ను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేటలో 6వ తేదీన వినాయక నిమ్మజ్జనం - విహెచ్‌పి జిల్లా శాఖ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణ పేట జిల్లా వినాయక నిమ్మజనానోత్సవలు నిమజ్జనం తేదీ 5/9/25 శుక్రవారం రోజు రాత్రి 9.30 నిమిషాలకు ప్రారంభమై తేదీ 6/9/25 శనివారము (అనంత చతుర్దశి) రోజు రాత్రి 11గంటల వరకు నిమజ్జనం కార్యక్రమం పూర్తి చేయడం జరుగుతుందని ,జిల్లా విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి కన్నా శివకుమార్ ఉత్సవ కమిటీ కార్యదర్శి మిర్చి వెంకటయ్య, విహెచ్పి నగర అధ్యక్షుడు మురళిబట్ట నగర కార్యదర్శి కడదాసు ప్రవీణ్ కుమార్, చిన్నారెడ్డి, వడ్ల శ్రావణ్ కుమార్, టక్ చెందు, రాఘవ, తదితర ఉత్సవ కమిటీ సభ్యులు తెలపడం జరిగింది.

## బీసీలకు 42శాతం రిజర్వషన్ల ప్రకటనపై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి ,ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కొత్తకోట కాంగ్రెస్ నాయకులు



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** కొత్తకోట చౌరస్తాలో సోమవారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆద్వర్యంలో రాష్ట్ర క్యాబినెట్ 42శాతం రిజర్వేషన్ కల్పిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ,ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి చిత్రపటాలకు కొత్తకోట కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర క్యాబినెట్ 42శాతం రిజర్వేషన్ ఆమోదించడం ద్వారా చారిత్రక నిర్ణయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా రిజర్వేషన్లలో స్థానిక సంస్థల్లో బీసీలకు42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ,జీవో తీసుకురావాలని మంత్రి వర్గం నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. బీసీలకు వారి వాటా ప్రకారం రాజకీయ అవకాశాలు కల్పించాలని మొదటి నుంచి కోరుకుంటున్నా అగ్రనేత రాహుల్ గాంధీ ఆశయాలు తెలంగాణలో నెరవేరబోతున్నాయనీ ఇది చాలా శుభసూచికమని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగారపు బీచ్చుపల్లి ,టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతుల పల్లి శ్రీనివాస్ , మాజీ జెడ్పీటీసీ డాక్టర్ పి.జే. బాబు , జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులుపాపయ్య గారి కృష్ణారెడ్డి ,మాజీ ఉప సర్పంచ్ ఎన్.జె, బోయేజ్ , మాజీ సర్పంచ్ చర్లపల్లిశేఖర్ రెడ్డి , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి , మాజీ కో ఆప్షన్ సభ్యులు మిషెక్ , ప్రధాన కార్యదర్శి గుంత రమణ , మాజీ సర్పంచ్ సాయి రెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జెసిబి రాములు ,మాజీ వార్డ్ సభ్యులు మోహన్ రెడ్డి , రవీందర్ రెడ్డి , ముస్తఫా, అజీజ్, లతీఫ్ , గఫార్ , ముజీబ్, సాయిలు యాదవ్ , లక్ష్మన్న యాదవ్ , సంధ వెంకటేష్, నరేందర్ సాగర్, మాజీ వార్డ్ నెంబర్ సుభాష్, పేంటన్న యాదవ్, యాదయ్య సాగర్, శంకర్ యాదవ్, వెంకటేశ్వర్ రెడ్డి, ముంత బాలరాజు యాదవ్,అంజన్న యాదవ్, మందడి సూరి, కొమ్ము సుజ్ఞానం,రాజు సాగర్, తయాబ్, మన్నేం, మాజీ సర్పంచు పెంటన్న, బాలరాజు, అంజి , తదితరులు పాల్గొన్నారు.

## సీపీయస్ వద్దు - ఓపియస్ ముద్దు అంటూ మార్మోగిన నినాదాలు నిరసన ప్రదర్శన చేసిన ఉద్యోగ ఉపాధ్యాయులు



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లాలో తెలంగాణ ఉద్యోగుల జేఏసిటిజిఈజెఏసి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో సీపీయస్ విధానానికి వ్యతిరేకంగా ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల భాగస్వామ్యంలో భారీ స్థాయిలో నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. మొదట కలెక్టరెట్‌కు ర్యాలీ వచ్చి సీపీయస్ వద్దు - ఓపియస్ ముద్దు, పెట్టుబడుల పెన్షన్ - బ్రతుకంతా టెన్షన్, భద్రత లేని ఉద్యోగం అంటూ నినాదాలు చేసుకుంటూ జిల్లా కలెక్టర్ ప్రాంగణానికి చేరుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. జేఏసి చైర్మన్ నాగార్జున గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు రాష్ట్ర పరిపాలనలో కీలకం. 2004 తర్వాత చేరిన ఉద్యోగులు సిపిఎస్ కిందకి వచ్చారు. పెన్షన్ అనేది ఉద్యోగుల హక్కు %-% దానం కాదు. కావున ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వము మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలి అని డిమాండ్ చేశారు. సిపియస్ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ - ఉద్యోగుల భద్రత ప్రభుత్వాల బాధ్యత అని సుప్రీంకోర్టు 1982లోనే తెలియజేసినప్పటికీ పాలకులు పాత పెన్షన్ అమలు చేయడం లేదు. పాత పెన్షన్ విధానంతోనె ఉద్యోగులకు భద్రత ఉండేది. కానీ సీపీయస్ వల్ల ఉద్యోగులకు భరోసా, భద్రత లేకపోవడం విచారకరం అని తెలిపారు. ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్ ఆలస్యం %- ?%7,000 కోట్లు నేటి వరకు పెండింగ్ లొనే ఉన్నాయి. రిటైర్మెంట్ తర్వాత ఉద్యోగికి నెలకు కేవలం ?5,000 లోపు పెన్షన్ మాత్రమే వస్తుందని తెలిపారు. హాస్టల్ వార్డెన్ సుజాత మాట్లాడుతూ, భద్రత లేని ఉద్యోగం, బాధ్యత లేని సంసారం ఒక్కటే అని తెలిపారు. తక్షణమే సీపీయస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని పిలుపునిచ్చారు. జేఏసి నాయకులందరూ తక్షణమే సీపీయస్ విధానం రద్దు చేయకపోతే తదుపరి ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చారించారు. ఇట్టి కార్యక్రమంలో జాక్‌చైర్మన్- నాగార్జున గౌడ్ కో చైర్మన్లు : టిఎన్జిఓ - బీజాపూర్ ఆనంద్, ఎన్. భీమన్న, టీఎస్‌సిపిఎస్‌ఈయు నాగరాజు, వన్నవాడ రమేష్, టీఎస్ యుటిఎఫ్ గోపాల్, రమేష్, ఎస్టియుటిఎస్ పులిపాటి లక్ష్మన్న, టిటియు బుచ్చన్న, ఈశ్వర్, పెన్షనర్స్ అసోసియోషన్ రామన్ గౌడ్, పంచాయితీ సెక్రటరీ సంఘం - ఖాజ మీర్, మస్తాన్‌వలి, జూనియర్ లేక్చరర్స్ రామాంజనేయులు గౌడ్, టిపియుఎస్ - సఫాయి రవి, అగ్రికల్చరల్ సంఘం - లోకరాజు, మినిస్ట్రీ పంచాయితీ రాజ్ శాఖ-రాధకృష్ణ రెడ్డి, టిఆర్‌పిపి రవికుమార్, డిటిఎఫ్ - ప్రభాకర్ శాస్త్రి, లక్ష్మీనారాయణ, హాస్టల్ వెల్ఫేర్ అసోసియేసన్ సుజాత, రెవెన్యూ అసోసియేషన్ ఆర్ఐ నగేష్, మున్సిపాలిటీ రాజేష్, వివిధ శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్స్, తదితరులు పాల్గొన్నారు.

## అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు, స్టేషన్ రికార్డుల పరిశీలన..

**- వార్షిక తనిఖీలలో భాగంగా చిన్నంబావి పోలీస్టేషను తనిఖీ**

**- జిల్లాజోగులాంబ జోన్-%ఎXX% డిఐజి ఎల్ ఎస్, చౌహాన్ ఐపీఎస్**

**చిన్నంబావి మేజర్ న్యూస్:** సోమవారం వార్షిక తనిఖీలలో " భాగంగా వనపర్తి జిల్లా పరిధిలోని చిన్నంబావి, పోలీస్టేషన్లను జోగులాంబ జోన్ - %ఎ××% డిఐజి ఎల్ ఎస్, చౌహాన్ ఐపీఎస్ తనిఖీ చేశారు. డిఐజి కి ముందుగా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ పుష్ప గుచ్చం అందించి స్వాగతం పలికారు. అనంతరం డిఐజి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, పోలీస్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. పోలీస్టేషన్లను సందర్శించి స్టేషన్లో రికార్డ్స్ ను, పరిసరాలను తనిఖీ చేసి పోలీస్టేషన్ రిసెప్షన్, లాకప్ ,మెన్ బ్యారెక్, టెక్నికల్ రూం, పరిసరాలను పరిశీలించారు. పోలీస్టేషన్ల పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి, ఏ ప్రాంతాలలో నేరాలు, రోడ్ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి, కేసుల నమోదు వివరాలు, నేరస్థుల ప్రస్తుత పరిస్థితులు ఏవిధంగా ఉన్నవి తదితర వివరాలను పెండింగ్ లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను చిన్నంబావి, ఎస్సై జగన్ మోహన్ ను, అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ విధుల పట్ల అంకితభావం ఉండాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. న్యాయబద్ధంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల బాధ్యతని ముందుగా చట్టాలను స్వయంగా పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు. గ్రామాలలో, పట్టణాలలో అనుమానిత వ్యక్తులు ఎప్పుడు కనిపించినా వెంటనే తనిఖీ చేయాలని సూచించారు. అక్రమ మార్గంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడకుండా పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రమాదాల నివారించడానికి కృషి చేయాలని తెలిపారు. ఆర్థిక నేరాలకు కట్టడి చేయడానికి సీసీ టీవీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలకు చైతన్య పరచాలని పేర్కొన్నారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే ఆయా పోలీ



స్టేషన్ ల సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించేలా చూడాలని, అలాగే బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించేటట్లు ఆయా సిబ్బంది ద్వారా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు లాడ్జిలు మరియు పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణ గురించి గ్రామాలలో పట్టణాలలో మరియు ప్రజలకు ప్రజాప్రతినిధులకు యువకులకు గ్రామాల విపిఓలు, పోలీస్ అధికారులు, సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. తరుచూ వాహనాల తనిఖీ, నాకాబంది వంటి స్పెషల్ డ్రైవ్స్ చేపట్టి అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకోవాలని ఆయన అన్నారు. పోలీసు సిబ్బందితో మాట్లాడుతూ.. విధి నిర్వహణలో నిబద్దతతో ఉండాలని తమకు కేటాయించిన విధిని సక్రమంగా నిర్వహించినప్పుడే అధికారుల మన్ననలు పొందుతారని, చేసిన పనికి గుర్తింపు లభిస్తుందన్నారు. విధి నిర్వహణలో క్రమ శిక్షణతో ఉండాలని, స్టేషన్ కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలని అన్నారు. ఆరోగ్య విషయమై తగు జాగ్రత్తలు పాటిస్తూ, ఫిట్ గా ఉండాలని అన్నారు. ఈ వార్షిక తనిఖీ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరావు, వనపర్తి సీఐ, కృష్ణయ్య, కొత్తకోట సీఐ, రాంబాబు పెబ్బేర్ ఎస్సై, యుగంధర్ రెడ్డి, చిన్నంబావి ఎస్సై, జగన్, పెద్దమందడి ఎస్సై, శివకుమార్, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి



**అడ్డాకుల,మేజర్ న్యూస్ :** అడ్డాకుల వద్ద గల 44 వ జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా ఒకరు అస్పత్రి చికిత్స పొందుతూ మృతి చెందారు. ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. సంఘటనకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.బీసీవీఆర్ ప్రయివేట్ బస్సు 32 మంది ప్రయాణికులతో హైదరాబాద్ నుంచి పొద్దుటూరుకు బయలుదేరగా అడ్డాకుల మండల పరిధిలోని గుడిబండ కాటవరం స్టేజీల మధ్యన గల పల్లవి దాబా దగ్గర ఆగి ఉన్న కంటైనర్ ను బస్సు అదుపుతప్పి కొట్టడంతో బస్సులో ప్రయాణిస్తున్న క్లీనర్ అసన్ (35)నంద్యాలకు చెందిన ఆశ్రఫ్ ఉన్నిస (70)పొద్దుటూరు కమలాపురంకు చెందిన ఎల్లమ్మ (40) మృతి చెందారు. కాగా నంద్యాలకు చెందిన సుబ్బారాయుడు ఆస్పత్రి లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న జడ్చర్ల సీఐ కమలాకర్ రావు, భూత్పూర్ ఎస్ఐ చంద్రశేఖర్, అడ్డాకుల ఎస్సై శ్రీనివాసులు, ఎల్ అండ్ టి సిబ్బంది ప్రమాదంలో గాయపడ్డ వారిని హుటాహుటిన మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ట్రాఫిక్ ను నియంత్రణ చేశారు. కాగా కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## చేయూత అనాధ ఆశ్రమానికి ఆర్థిక సాయం



**అడ్డాకుల, మేజర్‌న్యూస్:** వనపర్తి జిల్లా కేంద్రంపరిధిలోని చిట్యాల గ్రామ స్టేజి సమీపానగల చేయూత అనాధాశ్రమంలో సోమవారం అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన సింగిల్ విండో చైర్మన్ మద్దూరి జితేందర్ రెడ్డి, శృతి రెడ్డి దంపతుల కూతురు వెన్నెల కృతి జన్మదినం సందర్భంగా అనాధాశ్రమంలోని పిల్లల సమక్షంలో కేక్‌కట్ చేసి జన్మదినవేడుకలు నిర్వహించారు. ఆశ్రమంలోని పిల్లలందరికీ భోజన సదుపాయం ఏర్పాటు చేయడానికి చేయూత ఆశ్రమ నిర్వాహకులకు ఆర్థిక సహాయం అందజేశారు. జన్మదిన వేడుకలో కుటుంబ సభ్యులు సతీష్ రెడ్డి, మానస పాల్గొన్నారు.

## రైతుకు 50,000 ఆర్థిక సాయం అందజేత



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల పరిధిలోని గట్టు రాయిపాకులలో సోమవారం రైతు ఆలేటి మషన్నకు గ్రామస్తులు రూ. 50 వేలు నగదు ఆర్థిక సాయం అందజేశారు. ఇటీవల రైతు మషన్న కాడెద్దులు పొలంలో కట్టేయగా పిడుగుపాటుకు గురై చనిపోయిన సంగతి తెలిసిందే, తీవ్రంగా నష్టపోయిన రైతును తమ వంతుగా ఆదుకున్నట్లు గ్రామస్తులు మధు, సత్యనారాయణ, లింగం, మల్లేష్ తదితరులు పేర్కొన్నారు.

## ఆక్సిడెంట్‌లో మరణించిన పోలీసు కుటుంబానికి విడోకార్పస్ ఫండ్ చెక్‌ను అందజేసిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



**గద్వాల్ మేజర్ న్యూస్ :** రోడ్డు ఆక్సిడెంట్ కారణంగా మరణించిన పోలీస్ అధికారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు, ఐపీఎస్., విడో కార్పస్ ఫండ్ చెక్ ను అందజేశారు. జిల్లా పోలీస్ కార్యాలయం లో గల పోలీస్ కంట్రోల్ రూమ్ విభాగంలో ఎ.ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న ఎమ్. ఎ. సమీద్ గారు 18.05.2025 న జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి భార్య సజిదా సుల్తానా మరియు వారి కుమారుడికి సోమవారం జిల్లా ఎస్పీ విడో కార్పస్ ఫండ్ క్రింద 1,00,000/- రూపాయాల చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వారి కుటుంబ స్థితి గతులను, వారి పిల్లల విద్యా అభ్యసన వివరాలను తెలుసుకోవడం జరిగింది.విధి నిర్వహణలో మరణించిన పోలీస్ కుటుంబాలకు అన్ని వేళలా అండగా ఉంటూ, వారి సంక్షేమానికి కృషిచేస్తామని అన్నారు. వీరి కుటుంబానికి రావాల్సిన మిగిలిన బెనిఫిట్స్ అన్ని కూడా త్వరగా వచ్చేందుకు కృషి చేయాలని కార్యాలయ ఏ.ఓ. గారిని ఆదేశించారు. ఈ కార్యక్రమములో కార్యాలయ ఏ.ఓ. బి.సతీష్, సూపరింటెండెంట్ నాగమణి, ఎమ్. ఎ. సమీద్ భార్య సజిదా సుల్తాన్ మరియు కుమారుడి పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం కార్యక్రమం.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి దేవాలయం లో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా మంటపం వద్ద ఉన్న లడ్డు, కండువాలు దేవాలయ చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్, ఆర్యవైశ్య మహాసభ సంఘం మండల, పట్టణ అధ్యక్షులు గంధం కిరణ్ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్ సంఘం సభ్యులు ఆద్వర్యంలో నిర్వహించిన వేలం పాటలో భక్తులు ఉత్సాహంగా పోటీ పడి వేలం పాటలో లడ్డు, కండువాలు దక్కించుకున్నారు. మొదటి లడ్డు దక్కించుకున్న వారు కలిమిచెర్ల గోపాల్ 25116, రెండవ లడ్డూ దక్కించుకున్న వారు గంధం కిరణ్ ప్రసాద్ 25116, వినాయకుడి కండువా దక్కించుకున్న వారు బాదం రఘు 11,116, వినాయకుడి శాలువ దక్కించుకున్న వారు మాచిపెద్ది వజ్రలింగం 11,116 అనంతరం వినాయక నిమజ్జనం కార్యక్రమం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య అనుబంధ సంఘాల భక్తులు ఉన్నారు.

## రామ్ రెడ్డిపల్లిలో వినాయక నిమజ్జనం



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** తెలకపల్లి మండల పరిధిలోని రామ్ రెడ్డి పల్లి గ్రామంలో ఆదివారం శ్రీరామాంజనేయ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో వినాయకునికి పూర్వ ఇతడు శ్రీకాంత్ శర్మ ఆధ్వర్యంలో భక్తి చర్ల తో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం తీర్థప్రసాదాలు అందజేసిన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు సాయంత్రం ఊరేగింపు నిర్వహించి వినాయకుని నిమజ్జనం చేశారు గ్రామ పెద్దలుచిన్నారులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని నిర్వహిస్తున్న శ్రీ గణేష్ ఉత్సవాల సందర్భంగా చివరి రోజు అయిన ఐదవ రోజు మామ్ చెట్టి బాలస్వామి వెంకటమ్మదంపతులు మరియు వేముల తిరుపతయ్య భగవంతమ్మ దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం ఆలయ పండితులైన విరివింటి శ్రీకాంత్ శర్మ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు , గ్రామ పెద్దలు కర్నాటి యాదవరెడ్డి, మామిడాల భగవాన్ రెడ్డి, మామిడాల మనోహర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు వేముల కృష్ణయ్య, రాజవర్ధన్ రెడ్డి ,సందీప్ రెడ్డి , గన్నోజి ప్రవీణ్, మాదంశెట్టి ఉమా మహేష్, ఆవుల శివ సాయి, గన్నోజు మల్ల చారి, కర్నాటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్, గోరంట్ల వెంకటేష్ తదితరులు ఘనంగా సన్మానించడం జరిగింది.

## సాతాపూర్‌లో వినాయకుని దర్శించుకున్న మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్.

**- అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నమాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్**



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండలంలోని సాతాపూర్ గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన వినాయక పూజా కార్యక్రమంలో సోమవారం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ప్రత్యేక అతిథిగా హాజరై గణనాథుని దర్శించు కున్నారు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శివరాజేశ్వరరావు కుటుంబ సభ్యులతో కలిసి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్థానిక దాత దౌడ బుర్రాన్ రాములు ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానంలో మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, యువ నాయకులు శివరాజేశ్వరరావు, సీనియర్ నాయకుడు గోపాలరావు పాల్గొని భోజనం చేశారు.ఈ సందర్భంగా గ్రామ నాయకులు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యంగా అరిపల్లి అర్జున్ యాదవ్, బోడ శేషయ్య, కుందేళ్ల నాగేష్, బోయ కురుమయ్య, శవకుల రాజు, కుసుమకరరావు, దౌడ రాజు, యూ. ఆంజనేయులు, రాంమూర్తి, ధనుస్సు శివ, ఎస్. ఆంజనేయులు, ఎస్. మల్లేష్, బెల్లే మల్లేష్, బెల్లే రాముడు, పీ. నాగరాజు, వడ్డే సత్యం, బీ. రమేష్, దౌడ రవి, బీ. సత్తి, మహేష్, హన్మంతు, రమణా, వెంకటేశ్వరరావు, వెంకటరమణా, లక్ష్మణ్ రావు తదితరులు, గ్రామ యువత, మహిళలు, రైతులు, భక్తులు పాల్గొని గణనాథుని ఆశీర్వాదాలు అందుకున్నారు.

## ఘనంగా గణపతి నిమర్జనం.. అన్నదాన ఏర్పాటు చేసిన గద్ద గూడెం నవీన్



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కోయిలకొండలో సోమవారం గణపతుల నిమర్జనం కన్నుల పండుగలే కొనసాగింది. ఆది ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఏర్పాటుచేసిన గణపతి మండపంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గద్దె గూడెం నవీన్ (నాని) అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఎస్సై తిరుపాజి పూజ క్రమంలో పాల్గొన్నారు. అనంతరం నిమజ్జన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో, కోమటి సత్తి. అనిల్. శ్రీధర్. సిద్దు. నరేష్. రాజు. రాకేష్. చిట్టి బాబు. కళ్యాణ్. పవన్. తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా గణనాథుడి నిమజ్జనోత్సవం



**లింగాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వివిధ గ్రామాలలో సోమవారం గణేష్ నిమజ్జనోత్సవం ఉత్సాహంగా సాగింది. మండల కేంద్రమైన లింగాలలోని మూడో వార్డ్ చెంచు స్కీమ్ కాలనీలో ప్రత్యేక అలంకరణతో ఏర్పాటు చేసిన మండపంలో కొలువైన గణేష్ ప్రతిమ వద్ద లడ్డు వేలం పాట పాడారు. సాంస్కృతిక, భజన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమలో గుత్తి వెంకటయ్య, ఇరుకు వెంకటేష్, పోల రవి, ఇరుకు సైదులు, సాత్పాటి వెంకటయ్య, అశోక్, జరుపుల దశరథం, నల్లగొండ పెద్ద శ్రీను,సిపిఐ శ్రీను, పెంటయ్య, రామరాజు, నాగరాజు, మహేష్, బాబు, కిరణ్, జ్ఞానేశ్వర్, గణేష్, నాని,నాగేశ్వరమ్మ, శారదమ్మ శిలా, శాంత బాయి, మహిళలు, యువకులు చిన్నారులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలలో పూజ కార్యక్రమంలో పాల్గొన్న వనపర్తి జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్



**వనపర్తి టౌన్ మేజర్‌న్యూస్:** సోమవారం రోజు భక్తుల ఆహ్వానం మేరకు పలు వినాయక మండపాలు సందర్శించి విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వనపర్తి పట్టణం 30వ కార్డ్ న్యూ టౌన్ కాలని నిర్వాహకులు సాదరంగా వనపర్తి జిల్లా బీఆర్ఎస్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్‌ని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సాయి చరణ్ మణిదీప్ నగేష్ లక్ష్మి దామోదర్ రాణి జయ శివ తేజ కుమ్మరి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## గణనాధునికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్న మున్సిపల్ మాజీ చైర్మన్ బి.యస్.కేశవ్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్ :** గద్వాల జిల్లా కేంద్రంలోని 2వ వార్డులో ఎస్ఆర్‌జి గజముఖ యూత్ టీమ్ మహేష్ అధర్వంలో ఏర్పాటు చేసిన గణనాధునికి పూజ కార్యక్రమానికి బి.యస్.కేశవ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు తీసుకుని స్వామివారి ఆశీస్సులు పొందడం జరిగింది. అన్నదానం కార్యక్రమాని ప్రారంభించి భక్తులకు వడ్డించడం జరిగింది. మున్సిపల్ మాజీ చైర్మన్ బిఎస్‌కేశవ్ మాట్లాడుతూ ప్రతిసంవత్సరం ఇలాగే అంగరంగ వైభవంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కోటేష్ టిఎన్ఆర్ జగదీష్ నర్సింహులు వడ్డేకృష్ణ జయసింహా నర్సింహా ఎల్‌బిపి ,భక్తులు మరియు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులకు అందజేసే దరఖాస్తులను జాప్యం లేకుండా క్షుణ్ణంగా పరిశీలించాలి. ప్రజావాణి కార్యక్రమంలో 69 దరఖాస్తులు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** సోమవారం నాడు కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్ట ర్లు పి.అమరేందర్, దేవ సహాయంతో కలిసి జిల్లా కలెక్టర్ జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరిం చడమే ప్రజావాణి యొక్క ముఖ్యఉద్దేశమని స్పష్టం కలెక్టర్ చేశారు. ప్రజావాణిలో ప్రజలు నుంచి వివిధ సమస్యలతో కూడిన దరఖాస్తులు వచ్చాయని, వివిధ శాఖలకు సంబందించిన మొత్తం (69) దరఖాస్తులను స్వీకరించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ వివిధ విభాగాల సూపరింటెండెంట్లు మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించండి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 36 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్.

**గద్వాల మేజర్‌న్యూస్:** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 46 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించగా, అట్టి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవచ్చు :

**వనపర్తి క్రైమ్ మేజర్‌న్యూస్:** సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ.రావుల గిరిధర్ ఐపీఎస్., ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 06మంది ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్సైలకు మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది సోమవారం రోజు ప్రజావాణిలో మొత్తం 06 ఫిర్యాదులు. 03, భూతగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు 02,భార్యభర్తల ఫిర్యాదులు, 01, పరస్పర గొడవకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

## దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్ నగర్,మేజర్ న్యూస్: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు నుండి స్వీకరించిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో 71 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రతి దరఖాస్తుకు సమాధానం ఇవ్వడం, అవసరమైన సమాచారం ప్రజలకు అందించడం, సమస్య పరిష్కారం దిశగా స్పష్టమైన రిపోర్టులు సమర్పించడం ప్రతి అధికారి యొక్క బాధ్యత అని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి,జడ్.పి.సి. ఈ.ఓ వెంకట రెడ్డి,డి.ఆర్.డి.ఓ నర్సింహులు,ఆర్.డి.ఓ నవీన్, అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సురవరం సుధాకర్ రెడ్డి ఆశయ సాధనకు పోరాటం: సిపిఐ



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సమ సమాజ ఆశయ సాధనకు పోరాటం సాగించాలని సిపిఐ అనుబంధ ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీరామ్, విజయ్ పట్టణ కార్యదర్శి రమేష్ పిలుపునిచ్చారు. సోమవారం గద్వాల జిల్లా ఉండవల్లి మండలం కంచుపాడు లో సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభకు పానుగల్ వనపర్తి గోపాల్పేట మండలాల నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో సుధాకర్ రెడ్డికి జోహార్లు అర్పించారు. ఉమ్మడి పాలమూరు జిల్లా కంచుపాడులో జన్మించి ప్రజా పోరాటాలు ఊపిరిగా జాతీయ రాజకీయాలకు ఎదిగిన మచ్చలేని నాయకుడు అన్నారు. మాజీ సర్పంచ్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, జె. చంద్రయ్య, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, పట్టణ కన్వీనర్ జయమ్మ, పానగల్ మండల కార్యదర్శి కురుమయ్య, కమ్మావుల పెంటయ్య, కాటం చిన్న నారాయణ, కాకం కాశన్న, పెద్ద హనుమంతు, చిన్న రాముడు, చెన్నమ్మ, శిరీష ,జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభకు బయలుదేరిన కమ్యూనిస్టు నేతలు

### - సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కేశవులు గౌడ్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం అందరికీ తెలిసిన విషయమే. సుధాకర్ రెడ్డి స్వగ్రామమైన కంచుపాడు లో సోమవారం భారత్ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సంతాప సభను ఏర్పాటు చేయగా తెల్కపల్లి మండల నుంచి దాదాపు 20 మంది కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఆ సంతాప సభకు బయలుదేరి వెళ్లారు. సురవరం నాకర్ రెడ్డి సంతాప సభకు బయలుదేరి వెళ్లిన వారిలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కేశవులు గౌడ్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి సూర్య శంకర్ గౌడ్, సిపిఐ తెల్కపల్లి మండల కార్యదర్శి వేనేపల్లి రవీందర్, ఏఐవైఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు దేశమోని ఆంజనేయులు సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బాలమురళి, తోపాటు శాఖ సెక్రెటరీ బుగ్గ స్వామి గౌడుగు విష్ణు, బుచ్చల్, సుల్తాన్ కృష్ణారెడ్డి జమ్ములు నారాయణ నరసింహ సంతాప సభకు వెళ్లిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె కేశవులు గౌడ్ మాట్లాడుతూ సులవరం సుధాకర్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగిన రోజుల్లో అందరికీ సుపరిచితుడని, ఆయన మరణం పార్టీకి ఈ ప్రాంతానికి ఎంతో లోటు అని పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీలో నిబద్ధతగా పనిచేసి విద్యార్థి దశ నుండి భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎదిగిన గొప్ప నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి అని తెలిపారు.

## మాదక ద్రవ్యాలు ఉత్పత్తి. వినియోగించడం జరగకుండా చర్యలు

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు ఉత్పత్తి చేయడం కానీ వినియోగించడం కానీ జరుగకుండా కట్టుదిట్టమైన నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం ఐ.డి.ఒసి సమావేశ మందిరంలో జిల్లాస్థాయి నార్కోటిక్ సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంబంధిత శాఖల నుండి నివేదిక తీసుకోవడంతో పాటు బాధ్యతలను అప్పగించారు. మాదక ద్రవ్యాల సరఫరాపై పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో ఉన్న క్యాంటీన్ లు, పాన్ షాప్ లు, వైన్ షాపులలో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ నిఘా పెట్టాలని ఆబ్కారీ, డ్రగ్ ఇన్స్పెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోనికళాశాలల్లో ఏర్పాటు చేసిన యాంటీ డ్రగ్ కమిటీలను క్రియాశీలంగా మార్చి ప్రతి నెల మొదటి శుక్రవారం యాంటీ డ్రగ్ సమావేశాలు నిర్వహించి విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు జరిగే విధంగా చూడాలని ఇంటర్మీడియట్ నోడల్ అధికారి, జిల్లా విద్యా శాఖ అధికారిని ఆదేశించారు. డిఎస్పీ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ 2025 సంవత్సరంలో 6 కేసులు నమోదు అయినట్టు తెలిపారు. ఇందులో వనపర్తి పట్టణంలో 2, గోపాల్ పేట మండల పరిధిలో 2, పెబ్బేరులో 2 కేసులు నమోదు అయినట్లు తెలిపారు. మాదక ద్రవ్యాలు వినియోగించే వారిపై, సరఫరా చేసే వారిపై, గంజాయి పండించే వారిపై స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇటీవల శిక్షణ పొందిన పోలీస్ శునకాలు మాదక ద్రవ్యాలను సులువుగా గుర్తిస్తున్నాయని వీటి సహాయంతో అనుమానం ఉన్న ప్రతి చోట తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. అనుమానం వస్తె కళాశాలల్లో ను శునకాల ద్వారా తనిఖీలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్, లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య, ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, ఎక్సైజ్ సూపరిండెంట్ బి శ్రీనివాస్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చోనిపల్లి గ్రామంలో పర్యటించిన గట్టు మాజీ ఎంపీపీ జె. విజయ్ కుమార్



**ధరూర్ మేజర్ న్యూస్ :** గట్టు మండలం ముచ్చోనిపల్లి గ్రామానికి గ్రామపంచాయతీ భవన నిర్మాణమునకు రూ 20 లక్షలు మంజూరైనట్లు మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ తెలిపారు ఈ 20 లక్షల రూపాయలతో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద గ్రామపంచాయతీ భవనం నిర్మించు కొనుటకు గాను ముచ్చోని పల్లి గ్రామంలో గ్రామ పెద్దలతో కలిసి గ్రామపంచాయతీ నిర్మాణమునకు స్థల పరిశీలన చేయడం జరిగింది. స్థలాన్ని గుర్తించి త్వరలో భవన నిర్మాణ పనులు ప్రారంభించే ఏర్పాటు చేస్తున్నట్లు అదేవిధంగా మా గ్రామానికి అంగన్వాడి భవన నిర్మాణమునకు నిధులు మంజూరు చేయించాలని గ్రామస్తులు కోరగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయిస్తానని మాజీ ఎంపీపీ జె.విజయ్ కుమార్ తెలిపారు పంచాయతీ భవనం నిర్మాణం వల్ల గ్రామ ప్రజలకు అన్ని రకాల ఉపయోగాలు ఉంటాయని కనుక త్వరగా నిర్మించుకునే విధంగా కాంట్రాక్టర్ పనిచేయాలని తెలిపారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు కే నర్సింలు, చిన్న గోవిందు, గోపాల్ రెడ్డి, సోమశేఖర్, ఆంజనేయులు,ప్రసాద్, పెద్దహనుమంతు, కర్రెప్ప, వెంకటన్న, దాసరి నరసింహులు, ప్రభుదాసు, నరసింహులు,సురేష్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణేశ్ మండపాలలో అన్న ప్రసాద కార్యక్రమం



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆశన్ పల్లి గ్రామం లో హనుమాన్ దేవాలయం దగ్గర హనుమాన్ యూత్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం ఘనంగ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గణపతి విగ్రహ దాత కుడుముల రవీందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి మరియు అన్న ప్రసాద దాతలు కుడుముల కిష్ట రెడ్డి, బాల్ రెడ్డి, మంజుల రాజేందర్ రెడ్డి లు ప్రత్యేక పూజలు చేసి భక్తులకు గ్రామ ప్రజలకు అన్నప్రసాద కార్యక్రమం చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు నారాయణ రెడ్డి, సదానందం, వెంకట్ రెడ్డి, హనుమాన్ యూత్ ఫ్రెండ్స్ పవన్, సురేష్, నవీన్, భీమవర్ధన్ గౌడ్, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యా దులకు ప్రాధాన్యత నిస్తూ త్వరితగతిన పరిష్కరించాల ని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అధికారులను ఆదేశించా రు. సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మంది రంలో, జిల్లా కలెక్టర్ ఛాంబర్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 45 దరఖా స్తులు ఫిర్యాదులు అందా యి. జిల్లాలోని వివిధ ప్రాంతా ల నుండి వచ్చిన ఫిర్యాదుదా రులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్ శ్రీను ట్రైని కలెక్టర్ ప్రణ య్ కుమార్ ను విన్నవిస్తూ అర్జీలుసమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ ఫీల్డ్ విజిట్ చేయాలని, సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యల ను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయా లని సూచించారు. ఈ కార్య క్రమంలో వివిధ శాఖల అధి కారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి : జిల్లా ఎస్పీ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్క రించాలని, ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్లో ఉంచ రాదని, ప్రజలకు తక్షణమే న్యాయం అందించి పోలీస్ వ్యవస్థ పై నమ్మకం భరోసా కలిగేలా విధులు నిర్వర్తిం చాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. ప్రతి సోమ వారం జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా సోమవారం ఉదయం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 7 మంది ఫిర్యాదులను. ఎస్పీ పరిశీలించి సంబంధిత పోలీ స్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని తగిన సలహాలు సూచనలు చేశారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు.

## సర్కార్ భూములను పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ కు వినతి



కృష్ణ మేజర్ న్యూస్: మండలంలోని కబ్జాకు గురైన ప్రభుత్వ, అసైన్డ్ భూములను పరిరక్షించాలని మండల బీజేపీ అధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఆనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని మురహరి దొడ్డి,గురుజాల గ్రామాల్లో సర్వే నెం 169,24 లో ప్రభుత్వ, అసైన్డ్ భూములను కొందురు సెటిలర్లు అప్పటి రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై అక్రమంగా రికార్డులను తారుమారు చేసి చట్ట విరుద్ధంగా యాజమాన్య హక్కు పొంది అనుభవిస్తున్నారన్నారు. అసలైన నిరుపేద రైతుల పొట్ట కొట్టి కోట్లకు కోట్లు కూడగట్టుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తగు విచారణ జరిపించి అసలైన నిరుపేదలకు యాజమాన్య భూమి హక్కు కల్పించి తగు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ను వారు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప, బాల్ రాం రెడ్డి,మజ్జిగ సురేష్, మల్లేష్ హుస్సేనప్ప ఆర్. వెంకటేష్ ,రాఘవేంద్ర ,తిమ్మప్ప, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మురికి వాడలో కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు





**మద్దూర్ మేజర్ న్యూస్:** మున్సిపల్ పట్టణ కేంద్రంలో 15వ వార్డు రొయ్యల గేరి కాలనీలో వర్షపు నీళ్ల వల్ల ఒకే దగ్గర చేరి కుంపటిగా మారిందని కాలనీవాసులు మండిపడుతున్నారు. మద్దూరు పట్టణం గ్రామస్థాయి నుండి మున్సిపాలిటీ వరకు మార్పు చెందిన కూడా సమస్యలు మాత్రం ఎక్కడికక్కడే నిలిచిపోయాయని ప్రజల ఆరోపిస్తున్నారు. సోమవారం రోజు రొయ్యల గేరి నివాసులు తమ కాలనీ గురించి మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. వర్షం నీరు వల్ల చిన్నారులు పెద్దలు రోగాలకు గురి కావడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉషప్ప, శ్రీనివాస్, అంజి తదితరులు పాల్గొన్నారు.


## హైదరాబాద్‌లో మహాదర్నాకు హాజరైన మండల ఉపాధ్యాయులు




**దామరగిద్ద మేజర్ న్యూస్ :** పిఆర్‌టియు రాష్ట్ర సంఘం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు మరియు ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి పిలుపుమేరకు హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ దగ్గర మహాధర్న కార్యక్రమానికి ఉపాధ్యాయులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి దామరగిద్ద మండల నాయకులు సత్యనారాయణ రెడ్డి, పి ఆర్ టి యు సీనియర్ నాయకులు శంభు లింగం ,ప్రధాన కార్యదర్శి రమేష్ సూర్మి, పి ఆర్ టి యు లీడర్లు అధిక సంఖ్యలో తరలి వెళ్లడం జరిగింది. పి ర్ టి యు పంతం ..సిపిఎస్ అంతం అనే నినాదంతో పదివేల మంది పైగా ఉపాధ్యాయులు 33 జిల్లాల నుండి తండోపతండాలుగా నల్ల టీ షర్టు తొడుక్కొని నిరసన తెలియజేశారు. మహిళా ఉపాధ్యాయులు కూడా నల్ల చీరలు కట్టుకొని ప్రత్యేకత చాటుకున్నారు. ప్రభుత్వము మెడలు వంచి సిపిఎస్ ను రద్దు చేసేదాకా విశ్రమించేదే లేదంటూ ఉపాధ్యాయులు గట్టిగా హెచ్చరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ బి మోహన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీపీఎస్ ను రద్దు చేస్తే చరిత్రలో నిలిచిపోతారన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిఏ జైపాల్ రెడ్డి తండ్రి రామచంద్ర రెడ్డి దశదిన కర్మ కార్యక్రమం

**- హాజరైన స్పీకర్ గడ్డంప్రసాద్ కుమార్, ఎమ్మెల్యే వంశీకృష్ణ, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, ముఖ్యమంత్రి సోదరుడు కృష్ణారెడ్డి, మైనంపల్లి హనుమంతరావు**



**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీఅనుముల రేవంత్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు (పిఏ) జైపాల్ రెడ్డి తండ్రి శ్రీ రామచంద్ర రెడ్డి దశదిన కర్మ కార్యక్రమం తీర్మాలాపూర్ గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖ నాయకులు హాజరై, రామచంద్ర రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. నివాళులు అర్పించే ప్రముఖులలో శాసనసభ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మరియు మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, మల్కాజ్‌గిరి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మైనంపల్లి హనుమంతరావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కృష్ణారెడ్డి,జైపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని, రామచంద్ర రెడ్డి గారికి నివాళులు అర్పించారు.

## గణనాథుని శోభాయాత్ర ఉత్సాహంగా



**ఊట్కూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని పాతపేట వీధికి చెందిన నదులాపురం శశికళ%-%హనుమంతు దంపతులు, కుటుంబ సభ్యులు తమ నివాసంలో ఐదు రోజులపాటు వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ప్రతి రోజు ప్రత్యేక పూజలు, హారతులు, భజన కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమం ద్వారా భక్తులకు ప్రసాదం అందించారు. ఈ ఉత్సవాల్లో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాధుని ఆశీస్సులు పొందారు. గత రెండు సంవత్సరాలుగా వినాయకుని ప్రతిష్ఠ చేస్తూ వస్తున్న వీరు, ఈ ఏడాది మూడోసారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఆదివారం సాయంత్రం వినాయకుని శోభాయాత్రను ఇంటి నుండి ఊర వీధుల గుండా ఊట్కూరు పెద్ద చెరువుకు తీసుకెళ్లి, డప్పుల సవ్వడి మధ్య భక్తిగీతాల నడుమ భక్తులు ఘనంగా నిమజ్జనం చేశారు.

## 10 ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ

**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** ప్రజావాణిలో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి, వాటి పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి కృషి చెయ్యడం జరుగుతుందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, ఐపిఎస్. అన్నారు. నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 10 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి, బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. వచ్చిన పిర్యాదులలో కొడుకు తన తల్లిని చూసుకోక పోవడం- 01, భర్తల వేధింపులకు సంబందించి -02, ప్లాట్ సంబందించి - 02, భూ వివాదాలకు సంబందించి -02, గొడవలకు సంబందించి- 01, ఇతర అంశాలకు సంబంధించి -02 పిర్యాదులు రావడం జరిగింది.

## భక్తి రసభరితంగా మండల స్థాయి భజన పోటీలు



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని భవాని మందిరంలో ఆదివారం రాత్రి గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మండల స్థాయి భజన పోటీలు ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన భజన మండలి సభ్యులు భక్తి భావంతో మనసును హత్తుకునే ప్రదర్శనలు ఇచ్చారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా కర్నాకర్, భాస్కర్ వ్యవహరించి విజేతలను ప్రకటించారు. ప్రథమ స్థానం: భీరలింగేశ్వర భజన మండలి, పెద్దజెట్రం %-% రూ.11,000, ద్వితీయ స్థానం: శ్రీరాం భజన మండలి,పెద్దపోర్ల %-% రూ.8,000, తృతీయ స్థానం: ఊట్కూర్ భజన మండలి, ఊట్కూర్ %-% రూ.5,000, విజేతలకు బహుమతులను బి.కె.ఆర్ ఫౌండేషన్ అందించింది. అనంతరం కమిటీ సభ్యులు న్యాయనిర్ణేతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నగర ఉత్సవ సమితి అధ్యక్షుడు అరవింద్, కార్యదర్శి గరిడీ లక్ష్మారెడ్డి, సభ్యులు యం.భాస్కర్, దొబ్బలి హనుమంతు, ఎస్ ఎస్ కే సమాజ్ అధ్యక్షుడు అశోక్ కుమార్ చౌదరి, యజ్ఞేశ్వర్ రెడ్డి, రమేష్ బాబు రిటైర్డ్ టీచర్, శంకర్ రిటైర్డ్ టీచర్, భరత్ అడ్వకేట్, వెంకట్ నారాయణ, రాములు, నర్సింగప్ప, నర్సింహ, కరుణాకర్, గొల్ల భాస్కర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## డీజేలకు స్వస్తి చెప్పి... సాంప్రదాయంగా పండుగలు జరుపుకోవాలి.

### జిల్లాలో 8 డీజేలు సీజ్: జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లాలో డీజే లకు స్వస్తి పలికి, సాంప్రదాయ పద్ధతిలో తమ పండగలు జరుపుకోనీ ఆదర్శంగా నిలవాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నా రు. సుప్రీంకోర్టు ఆదేశాల మేర కు శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని నారాయణపేట జిల్లా పరిధిలో డీజేలను నిషే ధించడం జరిగిందని తెలి పారు. జిల్లా ప్రజల కు ఎస్పీ విజ్ఞప్తి చేస్తూ డీజె ల సంస్కృతికి స్వస్తి చెప్పి మన సాంప్రదాయ పద్ధతిలో పండు గలు జరుపుకుందాం అని కోలాటం, బ్యాండ్ డబ్బులతో ఉత్సవాలను నిర్వహించు కోవాలని డీజెలను విడనాడి ఆరోగ్యకరమైన వాతావర ణాన్ని నిర్మించాలని ఎస్పీ పిలుపునిచ్చారు.

## తల్పునూర్ గ్రామంలో లో వినాయక లడ్డులు చోరీ పోలీస్ స్టేషన్లో పలువురు వ్యక్తులపై ఫిర్యాదు

**రేవల్లి మేజర్ న్యూస్ :** వినాయక స్వామి చేతిలో ఉంచిన లడ్డూలు అపహరణకు గురి కావడంతో భక్తులు ఆశ్చర్యపోయారు. ఈ ఘటన మండలంలోని తల్పునూర్ గ్రామంలో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ప్రతి ఏటా నిర్వహించే వినాయక ఉత్సవాల్లో భాగంగా, గ్రామాలలో కొలువుదీరిన వినాయకుడి విగ్రహాలకు నైవేద్యంగా లడ్డూలను సమర్పిస్తారు.ఆదివారం రాత్రి వరకు వినాయక స్వామి వారి చేతిలో ఉన్న లడ్డు, ఉదయం చూసేసరికి మాయమైనట్లు నిర్వాహకులు గుర్తించడం జరిగింది. ఈ దొంగతనం గురించి తెలిసిన భక్తులు గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పూజా కార్యక్రమాలు మొదలవకముందే లడ్డులు దొంగలించడంపై అందరూ ఆశ్చర్యపోయారు. ఈ ఘటన లొ కొంతమంది పై అనుమానం ఉన్నట్లు రేవల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇలా దొంగతనాలు, కొందరు గుర్తుతెలియని వ్యక్తులు దేవాలయం గుడి, రైతు వేదికలలో మద్యం సీసాలు, మాంస ముక్కలు వదిలేసి పోతున్నారని గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో పోలీసుల నిఘా లేదని మండిపడ్డారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున రేవల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

## భక్తి భావంతో సాగిన గణనాథుని శోభాయాత్ర



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఓబులాపూర్ గ్రామంలో ఆదివారం రాత్రి భక్తి శ్రద్ధల నడుమ గణనాథుని శోభాయాత్ర ఘనంగా జరిగింది. స్థానిక ఆంజనేయ స్వామి ఆలయం వద్ద హనుమాన్ యువసేన ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం భక్తులు సాంప్రదాయబద్ధంగా భజనలు చేస్తూ గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఆంజనేయ స్వామి ఆలయం నుండి ప్రారంభమైన ఈ శోభాయాత్ర సాయిబాబా ఆలయానికి చేరుకుని, నిమజ్జన కార్యక్రమంతో ముగిసింది. కార్యక్రమంలో హనుమాన్ యువసేన సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలంలో దగనాపురం గ్రామానికి చెందిన ఉమామహేశ్వర్ రెడ్డి రూ.99,500కి లడ్డూను సొంతం చేసుకున్నారు. గ్రామమంతా భక్తి, ఆనంద వాతావరణంలో నిండిపోయిన ఈ గణనాథుని శోభాయాత్ర విజయవంతంగా ముగిసింది.

## పిఆర్‌టియుఎస్ మహాధర్నాకు బయలుదేరిన ఉపాధ్యాయులు



**పెబ్బేరు మేజర్‌న్యూస్:** సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని వివిధ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాధర్నా కార్యక్రమానికి సోమవారం ఉపాధ్యాయు పెబ్బేరు మండలం అధ్యక్షులు చిన్న రాములు. ప్రధాన కార్యదర్శి దుర్గ ప్రసాద్. తో పాటు భారీగా తరలి వెళ్లారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కే.చంద్రశేఖర్ రెడ్డి,మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేష్,ఆశోకవర్దన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బి.దయానంద్, శ్రీరంగాపురం మండల ప్రధాన కార్యదర్శి విష్ణువర్దన్ నాయుడు, వెంకటయ్య, ప్రదీప్, కృష్ణ గౌడ్, దామోదర్, నరేష్, రవికుమార్, శ్రీనివాసులు,నాగరాజు, ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**పెబ్బేరు మేజర్ న్యూస్ :** అత్యవసర సమయాలలో వైద్యం చేయించుకొని, దారిద్రరేఖకు దిగువ ఉన్నవారు వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డిని సంప్రదించగా సీఎం రిలీఫ్ ఫండ్ కోసం ఆయన రెఫర్ చేశారు. వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదేశాల మేరకు స్థానిక పెబ్బేరు మండల నాయకులు లబ్దిదారులైనటువంటి బాలరాజుకు రూ.60వేలు, భాస్కర్ రూ.35వేలు, హైమావతి రూ.10 వేల చెక్కులను పెబ్బేరు పట్టణంలో సోమవారం లబ్దిదారులకు అందజేశారు.దీంతో లబ్దిదారులు ఎమ్మెల్యే మేఘారెడ్డికి, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,బుర్రమోని రాములు యాదవ్,పాతపల్లి మాజీ సర్పంచ్ రవీందర్,మార్కెట్ డైరెక్టర్లు రామన్ గౌడ్, మోతే రాములు,నరసింహ నాయుడు,నాయకులు వినయ్ కుమార్,వడ్డే అంజి, రణధీర్ రెడ్డి, మాజీ డైరెక్టర్ రాములు,సత్యనారాయణ రెడ్డి,శివకుమార్, తిరుపతయ్య, మిర్చి వెంకటేష్, కాటమొని వెంకటయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జనాలు ప్రశాంతంగా కొనసాగాలి

### - గణేష్ శోభయాత్ర నిర్వహించే రూట్ మార్గాన్ని పరిశీలన జిల్లా ఎస్పీ



**కోస్గి మేజర్ న్యూస్ :** గణేష్ నిమజ్జనం ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో కొనసాగాలని నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు.సోమవారం కోస్గి మండల కేంద్రంలోని గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయక విగ్రహాల శోభాయాత్ర నిర్వహించే మార్గాన్ని అధికారులతో కలిసి ఎస్పీ పరిశీలించారు. కోస్గి లోని మున్నూరు వాడ, బహార్ పెట్ లోనీ వినాయక విగ్రహాలను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి కమిటీ సభ్యులతో మాట్లాడారు.గణేష్ మండపాల వద్ద అప్రమత్తంగా ఉండాలని వాలంటీర్లు తప్పకుండా ఉండాలని, ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ తీసుకోవాలని ఎస్పీ వారికి సూచించారు. అనంతరం గణేష్ రూట్ మార్గాన్ని పరిశీలించారు. శివాజీ చౌక్ నుండి, రామాలయం వీధి నుండి మున్సిపల్ ఆఫీస్, మున్నూరు గేరి, సయ్యద్ పహాడ్ దర్గా నుండి సర్ద ఖాన్ పెట్ లోని దండం చెరువు వరకు రూట్ మార్గాన్ని పరిశీలించిన అనంతరం దండం చెరువు దగ్గర బారికేడ్లు ఏర్పాటు చేయడం, విగ్రహాలు పెద్దగా ఉంటే క్రేన్ ఏర్పాటు చేయాలని, చెరువు దగ్గర లైటింగ్, రూట్ మార్గంలో రోడ్డు మరమ్మతులు మొదలైనవి రెవెన్యూ , పోలీసులు అధికారులు సంయుక్తంగా దగ్గరుండి చూడాలని అధికారులకు సూచించారు. వినాయక నిమజ్జన శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేయడం జరుగుతుందని, గణేష్ మండపాల దగ్గర ఫైర్ సేఫ్టీ జాగ్రత్తలు తీసుకోవాలని, మంటపాల దగ్గర రాత్రి సమయంలో దొంగతనాలు జరగకుండా వాలంటీర్స్ కచ్చితంగా ఉండాలని సూచించారు. ప్రతి గణేష్ విగ్రహం దగ్గర పాయింట్ బుక్స్ ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ఉత్సవాలను ప్రజలు సంతోషంగా శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఆయన తెలిపారు. ఈసందర్భంగా కోస్గి సిఐ సైదులు, ఎస్సై లు బాలరాజు, విజయ్ కుమార్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ హయాంతో పోలిస్తే.. ప్రస్తుత కాంగ్రెస్ హయాంలోనే ఎక్కువ యూరియా పంపిణీ ..

### - మక్తల్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు....




**మక్తల్ మేజర్ న్యూస్ :** నియోజకవర్గం లో యూరియా పంపిణీ పై రైతులను అనవసరంగా గందరగోళానికి గురి చేస్తున్నారని, గత బిఆర్ఎస్ హయాంతో పోలిస్తే...ప్రస్తుత కాంగ్రెస్ హయాంలోనే ఎక్కువ మొత్తంలో యూరియా పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, సీనియర్ నాయకులు కట్ట సురేష్ గుప్తా, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏ రవికుమార్ తెలిపారు. వారు పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ...యూరియా పంపిణీతో పాటు రైతులకు సంబంధించిన అన్ని విషయాలపై అంబేద్కర్ సాక్షిగా చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. గత పది ఏళ్ల బిఆర్ఎస్ హయాంలో ఒకే విడతలో రైతులకు రుణమాఫీ అందించారా అని ప్రశ్నించారు. రైతుబంధు పేరుతో రైతులకు అదనంగా వచ్చే సబ్సిడీలకు పూర్తిగా ఎగనామం పెట్టారని అన్నారు.దళితులకు మూడెకరాలు ఇస్తామన్న హామీ ఎక్కడ పోయిందని, గత పది ఏళ్లలో ఒక డబుల్ బెడ్ రూమ్ సైతం నియోజకవర్గంలో కట్టలేకపోయారని అన్నారు. ఎంతమంది బీసీలకు బీసీ బందు, దళితులకు దళిత బంధు ఇచ్చారో లెక్కలు చెప్పాలని ప్రశ్నించారు.మక్తల్ నియోజక వర్గంలో స్థానికుడు, బీసీ బిడ్డ ఆయన వాకిటి శ్రీహరి స్థానిక ప్రజల అండదండలతో తొలిసారి ఎమ్మెల్యే అయినా అధిష్టానం ఆశీస్సులతో మంత్రి పదవి సాధించారని, వాకిటి శ్రీహరి చొరవతోనే 150 పడకల ఆసుపత్రి పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయని, కావాలంటే వెళ్లి చూసుకోవచ్చని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన కొద్ది రోజుల్లోనే సంగంబండ బండరాయిని పగలగొట్టి... కొన్ని గ్రామాలకు సాగునీరు అందించిన ఘనత వాకిటి శ్రీహరిదే అన్నారు. కిడ్నీ రోగులకు డయాలసిస్ సెంటర్ లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో డయాలసిస్ సెంటర్ ను పట్టుబట్టి ఏర్పాటు చేయించిన ఘనత వాకిటి శ్రీహరిదేనని తెలిపారు.నియోజవర్గ అభివృద్ధిలో ఎవరు సలహాలు సూచనలు ఇచ్చినా స్వీకరిస్తామని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారని, అయితే ప్రతి అంశంలోనూ అభివృద్ధికి అడ్డుపడుతూ మంత్రిపై లేనిపోని విమర్శలు చేస్తే చూస్తూ సహించేది లేదని హెచ్చరించారు. యూరియా విషయంలో పూర్తిగా కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యత ఉన్నా... కేవలం మంత్రిని విమర్శిస్తున్నారని, బిజెపి ఎంపీ అయిన మీ అక్క డీకే అరుణని ఎందుకు విమర్శించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రులు ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి యూరియా అవసరానికి తగినట్లు సప్లై చేయాలని కోరినా కేంద్రం ఆలస్యం చేస్తోందని, అయినా కూడా రైతులకు అవసరానికి తగినతంగా యూరియా అందుబాటులో ఉంచుతున్నామని అన్నారు.తెలంగాణ రాష్ట్ర మక్తల్ నియోజకవర్గ తొలి కాంగ్రెస్ ఎమ్మెల్యే గా మీరు గెలిచారని, కాంగ్రెస్ గుర్తుపైనే ఆరోజు కాంగ్రెస్ శ్రేణులు అందరూ సహకరిస్తేనే ఎమ్మెల్యే అయ్యారని, తెలంగాణ రాష్ట్ర మక్తల్ నియోజకవర్గ తొలి కాంగ్రెస్ ఎమ్మెల్యే అని చెప్పుకోవాలని సూచించారు. 2004లో సైతం స్వర్గీయ చిట్టెం నర్సిరెడ్డి గారిని కాంగ్రెస్ గుర్తుపైనే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గెలిపించుకున్నామని, ఆ తర్వాత ఉప ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ గుర్తుతోనే కాంగ్రెస్ పార్టీ శ్రేణుల అండదండలతో గెలిచిన సంగతి మరువవద్దని గుర్తు చేశారు. గత ఎన్నికల్లో బీసీ వర్గాల ముద్దుబిడ్డ వాకిటి శ్రీహరి 17 ఓట్ల తేడాతో మిమ్మల్ని ఓడించారని మరోసారి గుర్తు చేశారు. అభివృద్ధికి సహకరిస్తే తప్పకుండా సలహాలు సూచనలు స్వీకరిస్తామని, లేనిపోని ఆరోపణలతో మంత్రి వాకిటి శ్రీహరి పై విమర్శలు చేస్తామంటే కార్యకర్తలు ఎవరు చూస్తూ ఊరుకోరని, దయచేసి మీకంటే చిన్నస్థాయి అయిన కార్యకర్తలతో అనిపించుకోవద్దని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు శ్రీనివాసులు, ఫయాజ్, పారేవుల విష్ణు, నూరుద్దీన్, మందుల నరేందర్ ,కట్ట వెంకటేష్, బోయ వెంకటేష్, ఓబులేష్, కావాలి రాజేందర్ , వల్లంపల్లి లక్ష్మణ్, కావలి తాయప్ప, టీవీ9 వెంకటేష్, బోయ నరసింహ, కల్లూరి గోవర్ధన్, వాకిటి భాస్కర్, సాదిక్, మెకానిక్ రాము , పీర్ పాషా, కొత్త గార్లపల్లి అశోక్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎస్ రద్దుకై కదిలిన ఉద్యోగ సైన్యం



**కృష్ణ మేజర్‌న్యూస్:** సీపీఎస్ అంతమే లక్ష్యంగా హైదరాబాద్లో జరిగే మహాధర్నాకు సోమవారం జిల్లా పీఆర్టీయు అధ్యక్షులు వై.జనార్దన్ రెడ్డి అధ్వర్యంలో మండల ఉపాధ్యాయ సైన్యం భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పీఆర్టీయు మండల అధ్యక్షులు డీ శేఖర్ మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ 1 నా దేశవ్యాప్తంగా మనకి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ పెన్షన్ విధానం ఎన్పీఎస్లో చేరాలని కేంద్రం కోరడంతో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం ఉద్యోగ ఉపాధ్యాయుల సంక్షేమంపై ఆలోచించకుండా (ఎన్పీఎస్ )లో భాగంగా తెచ్చిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (సిపిఎస్) అమల్లోకి తెచ్చి ఉద్యోగ ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. ప్రతి నెల ఉద్యోగ జీతం నుండి 10 నుండి 14% వరకు వసూలు చేసి ఉద్యోగ విరమణ అనంతరం ఏక మొత్తంలో ఇస్తామని ప్రకటించి కానీ ఈ పైసలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు షేర్ మార్కెట్లో పెట్టుబడులు పెడుతూ ఉద్యోగికి తీవ్ర ఆర్థిక నష్టాలు ఏర్పడే పరిస్థితులు పొంచి ఉందని ఆనాటి కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వాల కు వదిలేసి చేతులు దులుపుకుందని మండిపడ్డారు. అదేవిధంగా తెలంగాణ కొత్త రాష్ట్రంగా ఆవిర్భవించి ఉపాధ్యాయ, ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాల్సింది పోయి కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం యధాతథంగా కొనసాగించడం పై ఉద్యోగ, ఉపాధ్యాయులను మోసం చేశారని వాపోయారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో ఉద్యోగ,ఉపాధ్యాయులకు శాపంగా మారినా సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చి ఆదమరిచారన్నారు. రెండు సంవత్సరాలుగా ఈ ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం ధోరణి అవలంబిస్తూ ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని మండిపడ్డారు. వెంటనే ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చి ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మండల అధ్యక్షులు దండు శేఖర్, గౌరవ అధ్యక్షులు యన్ శివరాజ్, ప్రధాన కార్యదర్శి యం ఆర్ అజయ్, అసోసియేట్ అధ్యక్షులు అనిల్ కుమార్, కార్యదర్శి వి రామకృష్ణ మరియు రాష్ట్ర, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు యన్ ఆశప్ప, పి నరేందర్,కె నర్సిములు,మీనా కూమారి,రేణుక దేవి,బి శ్రీనివాస్,తిమ్మప్ప,పి రాఘవేంద్ర, ఖాశీం అలీ, మోహన్,డి రవి కుమార్,రవితేజ,అనిల్ కుమార్,అశోక్,ఇమామ్ సాబ్ తదితరులు ఉన్నారు.

## బడుగు బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతకుంట అంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతకుంట అంజన్ రెడ్డి అన్నారు..బీసీ 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆదివారం అసంబ్లీ లో తీర్మానం చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం రాజీవ్ చౌక్ లో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి గణాంగ నివాళులు అర్పించారు.. తెలంగాణ రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని చూసి చలించిన కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ రాష్ట్రాన్నీ ఇస్తే బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని ..సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల బతుకులు మార్చేందుకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు చర్ల జనార్దన్ సాగర్.ఎండి బాబా నక్క రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్యాచ్ వర్క్ పనులు ప్రారంభం



**మాగనూర్ మేజర్ న్యూస్ :** మండలంలోని వడ్వాట్,మందిపల్లి గ్రామాల బిటీ రోడ్డు ఇటీవల కురిసిన వర్షాల కారణంగా రోడ్డు గుంతలు ఏర్పడి పూర్తిగా జలమయంతో రోడేదో గుంతేదో తెలియక గ్రామస్తులు ,ప్రయాణికులు తీవ్రంగా నరకయాతన పడుతున్నారు. ఆనంతరం మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల సోమవారం జాతీయ రహదారి 167 నుంచి వడ్వాట్, మందిపల్లి గ్రామాల వరకు రోడ్డు ప్యాచ్ వర్క్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. భవిష్యత్తులో నూతన రోడ్డు వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్నోరోజులుగా గుంతలరోడ్డుతో ఇబ్బందులు పడ్డ ప్రయాణికులకు తాత్కాలిక ప్యాచ్ రోడ్డు పనులతో ఉపశమనం కలగనుందని ఆయా గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్,శివరాం రెడ్డి, నర్సింహ రెడ్డి,రవిందర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్లు భాధ్యతాయుతంగా పనిచేయాలి : ఎంపీడీఓ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్స్ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎంపిడిఓ జయరాం నాయక్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో వీక్లీ రివ్యూ మీటింగ్ లో భాగంగా టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్స్తో ఆయనసమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ(ఎన్ఎంఎంఎస్) నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ యాప్ను పకడ్బందీగా ఉపయోగించి ఉపాధికార్మికుల నిజసమయంను నిర్ధారించడానికి, పారదర్శకంగా, మోసాలకు తావులేకుండా హాజరును నమోదు చేయాలని, జియో-ట్యాగ్ ఛాయాచిత్రాలను తీయాలని, కార్మికుల వేతనాల చెల్లింపులో, మాస్టర్ల నిర్వహణలో అలసత్వం వహించరాదని, రాబోయే సోషల్ ఆడిట్కు సంబంధించిన అన్ని రికార్డులను పునఃసమీక్షించు కోవాలని ఆయన అన్నారు.ఈ సమావేశంలో ఏపీవో జ్యోతి మండల పరిధిలోని టెక్నికల్ అసిస్టెంట్స్,ఫీల్డ్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తికి తీవ్ర గాయాలు





**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో మాజీ ఎంపిటిసి దుబ్బన్న అనే వ్యక్తి కక్షపూరితంగా ధరూర్ గ్రామానికి చెందిన కుర్వ రామాంజనేయులు అనే యువకుడిపై వ్యవసాయ పొలానికి వెళుతున్న సందర్భంలో కుర్వ రామాంజనేయులు అనే యువకుడిపై పాత కక్షలు మనసులు పెట్టుకొని అకారణంగా దారిలో అడ్డగించి గడ్డపారతో తీవ్ర దాడి తీవ్రంగా గాయపడిన కురువ రామాంజనేయులు ధరూర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బిఆర్ఎస్ నేత నాగం శశిధర్ రెడ్డి వినాయక పూజలు



**తెలకపల్లి మేజర్న్యూస్:** తెలకపల్లిమండల కేంద్రంలో సోమవారం బిఆర్ఎస్ నియోజకవర్గ%శీ% నేత నాగం శశిధర్ రెడ్డి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, నేతను నాయకులు ఘనంగా సన్మానించారు, పార్టీ నాయకులు అర్థం రవి, కె.లక్ష్మారెడ్డి, బాలగౌడ్, బారిగారి లక్ష్మణ్, సాయిరాం, రమేష్, చందు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిఐటియు జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం ఏర్పాటు

**పాలమూరు మేజర్ న్యూస్:** సిఐటియు జిల్లా 14వ మహాసభల ఆహ్వాన సంఘం నేడు దేవరకద్ర వ్యవసాయ మార్కెట్లో ఏర్పాటు చేయనున్నట్టు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. కురుమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.స్కీం వర్కర్లు, అంగన్వాడి, ఆశ, మధ్యాహ్నం భోజనం, వివోఏ, ఫీల్డ్ అసిస్టెంట్లు, సంఘటిత రంగంలోని పారిశ్రామిక కార్మికులు, పోస్టల్, టెలికం, ఎల్ఐసి, బ్యాంక్, గ్రామపంచాయతీ, మున్సిపల్, అసంఘటిత రంగంలోని భవన నిర్మాణ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ప్రకటనలో కోరారు.

## కన్నుల పండుగగా వాసవీ ఆలయ మట్టి వినాయకుడి నిమజ్జనం



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలో వెలసిన వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రతిష్టించిన మట్టి వినాయకుడి నిమజ్జనం ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. అయిదు రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తి పాటల మధ్య నృత్యాలు చేస్తూ, మక్తల్ పట్టణ పెద్ద చెరువు లో నిమజ్జనం చేశారు. వేలంపాటలో గెలిచిన వారికి లడ్డూ, ఇతర ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి దేవాలయ కమిటీ అధ్యక్షులు కట్ట సురేష్ కుమార్ గుప్తా, మనసాని వెంకటేష్, యువజన సంఘము సభ్యులు, ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు, చిన్నారులు, భక్తులు, పట్టణ ప్రజలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గణపతిపూజలో పాల్గొన్న ఖాజీపూర్ మాజీ సర్పంచ్



**కోయిల్ కొండ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోయిల్ కొండ ఆంజనేయస్వామి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గణపతి పూజలో ఖాజీపూర్ మాజీ సర్పంచ్ కల్పనా బచ్చిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి విగ్రహ దాత మాజీ సర్పంచ్ కల్పనా బచ్చిరెడ్డిని నిర్వహకులు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. అదేవిధంగా పూజారి రాఘవేందర్ మంగళ హారతితో వేదమంత్రాలు చదివి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు లక్కీ లక్ష్మణ్ గౌడ్, నరేష్, సిద్దు, రమేష్ ,భరత్, తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి నైపుణ్య శిక్షణకు దరఖాస్తులు - డి వై ఎస్ ఓ శ్రీనివాస్

**పాలమూరు మేజర్ న్యూస్:** డివైఎస్ఓ శ్రీనివాస్ వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో శిక్షణ పొందేందుకుగాను ఈనెల 9వ తేదీ వరకు నిరుద్యోగ యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవాలని డివైస్ఓఎస్ శ్రీనివాస్ సోమ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 10వ తేదీన 18వ బ్యాచ్ ప్రారంభం కాబోతుందని, నిరుద్యోగ యువతీ యువకులు వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఏడవ తరగతి పాసయిన వారికి జెర్దోసి, మగ్గం,ఎలక్ట్రిషన్, పదవ తరగతి పాస్ అయిన వారికి ఎం ఎస్ ఆఫీస్, బ్యూటిషన్, ఫ్యాషన్ డిజైనింగ్,మొబైల్ సర్వీస్, రిఫ్రిజిరేషన్ ఎయిర్ కండిషన్ రిపేరు లో మూడు నెలలు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్హత ఆధార్ కార్డు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని వివరాలకు 9290020436 నెంబర్ని సంప్రదించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

## యోగాసనలో మొదటి స్థానం సాధించిన ఏఎస్ఐ వనజ - అభినందించిన ఎస్పీడీ జానకి




**పాలమూరు మేజర్ న్యూస్:** పోలీసు సేవా రంగంలోనే కాకుండా క్రీడల్లోనూ ప్రతిభ చాటి యోగాసనంలో మొదటి స్థానం సాధించిన మహిళా ఏఎస్ఐ వనజను ఎస్పీడీ జానకి సోమవారం తన కార్యాలయంలో అభినందించారు. తెలంగాణ యోగాసన అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు నెలలో ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్స్ యోగాసనా స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ 2025 లో మొదటి స్థానం సాధించడం గొప్ప విషయం అన్నారు. మహిళా ఏఎస్ఐగా పనిచేసున్న వనజ పట్టుదల, ఆదర్శనీయమైన కృషికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## సిపిఎస్ను రద్దు చేసి ఓపిఎస్ను అమలు చేయాలి




**దామరగిద్ద మేజర్న్యూస్:** పిఎఫ్ఆర్డిఏ చట్టం ద్వారా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ని అమలు చేసిన సెప్టెంబరు ఒకటిని పెన్షన్ విద్రోహదినంగా పరిగణించి మధ్యాహ్న భోజన విరామ సమయంలో జెడ్పిహెచ్ఎస్ క్యాతన్ పల్లి పాఠశాల ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డప్ప మాట్లాడుతూ పిఎఫ్ఆర్డిఏ చట్టంలో రూపొందించిన నియమావళి ప్రకారం భవిష్యత్తులో ఓ పిఎస్ ఉద్యోగులకు కూడా నష్టం కలుగుతుందని ప్రభుత్వాల ఆర్థిక సంక్లిష్టతను సాకుగా చూపి ప్రస్తుతం అమలవుతున్న ఓపిఎస్ని కూడా రద్దుచేసి 2004 తర్వాత నియామకమైన ఉద్యోగుల మాదిరిగానే 2004 కంటే ముందు నియామకమైన ఓపిఎస్ ఉద్యోగులకు కూడా సిపిఎస్ని అమలు చేసే వెసులుబాటు ప్రభుత్వాలకు ఉందని కావున ఓపిఎస్ మరియు సిపిఎస్ అనే తేడా లేకుండా ఉద్యోగ ఉపాధ్యాయులందరూ పిఎఫ్ఆర్డిఏ చట్టం రద్దు కోసం ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎం బి.సత్యనారాయణ ఉపాధ్యాయులు వెంకటప్ప, కనకప్ప ,దత్తాత్రి ,కృష్ణ, రవికుమార్, సునీత, నర్సప్ప ,బాలరాజ్ ,కవిత లు పాల్గొన్నారు.

## బీసీ బిల్లు ఆమోదం చరిత్రాత్మకం: మండల కాంగ్రెస్ నాయకులు.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో అసెంబ్లీ రిజర్వేషన్ల కాప్ ఎత్తివేస్తూ బిసి లకు 42 శాతం స్థానిక సంస్థలో రిజర్వేషన్ల బిల్లునీ ఆమోదించిన నేపథ్యంలో సోమవారం శ్రీరంగాపురం మండల కేంద్రంలో పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి, స్వీట్స్ పంచి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి, కుల గణన చేసి దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని అన్నారు. అనంతరం బిల్లుల ఆమోదంపై హర్షం వ్యక్తం చేస్తూ నమ్మకం అంటే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటే నమ్మకమని పంచాయతీరాజ్ చట్ట సవరణ, బీసీ బిల్లు ఆమోదం సందర్భంగా అది మరోసారి నిరూపితమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ టౌన్ అధ్యక్షుడు కుమ్మరి గోవిందు, కంబలాపూర్ మాజీ ఎంపిటిసి ఎల్లస్వామి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామచందర్,టౌన్ ఎస్సీ సెల్ శ్రీనివాసులు, బహుజన రమేష్,మండల సోషల్ మీడియా సోప్పరి రమేష్,మండల యూత్ కాంగ్రెస్ నాయకులు చందు చందు,వికలాంగుడు రవి,రమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ ఓట్ల వ్యత్యాసం మీద ఎంపీడీవోకు వినతి పత్రం

**రేవల్లి మేజర్ న్యూస్ :** మండలంలో ఐదు ఎంపీటీసీల స్థానాలు ఉన్నాయని,ఆయా స్థానాల్లో ఓట్ల మధ్య చాలా వ్యాతసం ఉన్నదని రేవల్లి మాజీ సర్పంచ్ శివరాం రెడ్డి తెలుపుతూ, 1020 ఓట్లతో కేశంపేట ఎంపీటీసీకి కల్పిస్తే, రేవల్లిలో మూడు వేల 937ఓట్లకు ఎంపీటీసీ స్థానాలు కల్పించారన్నారు. ఎంపీటీసీ ఓట్ల స్థానాలలో వ్యత్యాసాలు లేకుండా సరి చేయాలని ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు.

## ఎల్ఓసీని అందజేసిన ఎమ్మెల్యే



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కాకర్లపహాడ్ గ్రామానికి చెందిన రామచంద్రయ్య హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్నాడు. రామచంద్రయ్య వైద్య ఖర్చుల నిమిత్తం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి సోమవారం రూ.2.50లక్షల ఎల్ఓసీ అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో గల నిరుపేదలు అనారోగ్యానికి గురైనప్పుడు సీఎం సహాయ నిధి అండగా ఉంటుందని, పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు యండి మైనోద్దీన్, కట్ట వీరాంజనేయులు, నర్సిములు, గోపాల్, మైబు, భాను తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**వెల్దండ. మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని రంగనాయకుల. ఆలయంలో సోమవారం.గణనాథునికి. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. ప్రత్యేక పూజలు చేశారు అనంతరం. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వావిళ్ళ సంజీవ్ యాదవ్ జన్మ దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రతి ఒక్కరు భక్తి భావం అలవర్చుకోవాలని ఆయన అన్నారు అనంతరం సంజీవ్ యాదవ్ ను శాలువాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ. జియగూడ కమేల .సంఘం అధ్యక్షులు. జంగయ్య యాదవ్. సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్. నాయకులు శ్రీనివాస్ రెడ్డి. అలీ. శ్రీను. క్రిస్టల్. పురుషోత్తమా చారి. బాబా. అర్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్యం అందించాలి : కలెక్టర్ పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు వైద్యులు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీ లించి సిబ్బంది హాజరు రిజిస్టర్ మందుల స్టాక్ రిజిస్టర్ ను చూశారు. ఓపి, జనరల్ వార్డులను పరిశీలించి వైద్య సేవల గురించి ఆరా తీశారు. రోగులతో మాట్లాడి ఆసుపత్రి సేవలను గురించి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రి ఆవరణ, బెడ్స్ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి లోనే కాన్పులు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 30 పోలీస్ ఆక్ట్ అమలు : ఎస్పీడీ జానకి

**పాలమూరు మేజర్ న్యూస్:** శాంతి భద్రతల దృష్ట్యా జిల్లాలో ఈ నెల 30 వరకు పోలీస్ యాక్ట్ 30అమల్లో ఉన్నందున అనుమతి లేకుండా సభలు, ర్యాలీలు నిర్వహించొద్దని ఎస్పీ డి జానకి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 30 పోలీస్ ఆక్ట్ 1861ప్రకారం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి, పోలీస్ ఉన్నత అధికారుల అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు, ధర్నాలు జరుపరాదని కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు, ప్రేలుడు పదార్థం, నిషేధిత ఆయుధములను వాడరాదని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే 30 పోలీస్ ఆక్ట్ 1861 కింద శిక్షార్హులు అవుతారని పేర్కొన్నారు.

# పిఏసిఎస్ కార్యాలయం ముందు మాజీ ఎమ్మెల్యే ధర్నా

- యూరియా కోసం రైతులు పడిగాపులు
- సకాలంలో రైతులకు యూరియా పంపిణీ చేయాలి
- కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



**మద్దూర్ మేజర్ న్యూస్:** రైతులకు సకాలంలో యూరియా అందించాలని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ధర్నా చేపట్టారు. నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని పిఏసిఎస్ కార్యాలయం ముందు యూరియా కోసం రైతుల పక్షాన మాజీ ఎమ్మెల్యే ధర్నాలో పాల్గొని రైతులకు మద్దతు తెలిపారు. సీఎం సొంత నియోజకవర్గంలో రైతులకు యూరియా కొరత పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, పార్టీ శ్రేణులతో కలిసి కార్యాలముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం కోతల ప్రభుత్వం తప్ప, చేతల ప్రభుత్వం కాదని అన్నారు. యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని, ఆరోపించారు. హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని తెలిపారు. ఆరు గ్యారంటీ ల ఊసే లేదని, 420 హామీలతో తెలంగాణ ప్రజల్ని నిండా ముంచిందన్నారు. పాదయాత్ర లో తులం బంగారం, స్కూటీలు, నిరుద్యోగ భృతి, పెంచిన పెన్షన్ ఏ ఒక్కటి హామీలు అమలు కాలేదని తెలిపారు. సీఎం సొంత నియోజకవర్గంలో రైతులకు



యూరియా దొరకకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. రైతులు యూరియా కోసం సీఎం సొంత నియోజకవర్గం లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతులకు సకాలంలో యూరియాను అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున యూరియా కోసం నియోజకవర్గంలో ధర్నాలు, చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతు భరోసా, రుణమాఫీ అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. తెలంగాణలో మళ్ళీ పునర్వభవం కావాలంటే బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని, మాజీ ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు, వంచర్ల గోపాల్, మధుసూదన్ రెడ్డి, దౌల్తాబాద్ మాజీ జెడ్పిటిసి కోట్ల మైపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వీరారెడ్డి, సీనియర్ నాయకులు ఎండి సలీం, నెల్లి రాములు, రవి, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ
- ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను రాత్రివేళ ఆకస్మిక తనిఖీ



**లింగాల, మేజర్ న్యూస్:** విద్యార్థులు చదువులో రాణించినప్పుడే ఉజ్వల భవిష్యత్తు సాధించవచ్చునని అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. సోమవారం రాత్రి మండల కేంద్రమైన లింగాలలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థినీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినిలతో సమావేశమై మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే చక్కని క్రమశిక్షణ అలవర్చుకొని, సన్మార్గంలో పయనిస్తు ప్రణాళిక బద్దంగా ఇష్టపడి చదువుతూ నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. చదువుకోవాలని కోరిక బలంగా ఉన్నప్పుడు ఎంతటి ఉన్నతమైన లక్ష్యాన్నైనా సులువుగా సాధించవచ్చునని, చదువుకు పేదరికం అడ్డు ఆటంకం కాదని అన్నారు. విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో,వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అమలుపర్చు తున్న పథకాలను ప్రతి ఒక్కరు వాటిని సద్వినియోగ పరుచుకొని ప్రభుత్వ లక్ష్యం సిద్ధించే విధంగా పాటుపడాలి అన్నారు. ముఖ్యంగా బాలికలలో విద్యాశాతాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. నల్లమల్ల ముద్దుబిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ఎన్నడూ లేని విధంగా



విద్యార్థులకు కాస్మోటిక్ మేస్ చార్జీలను పెంచి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని వెల్లడించారు. ప్రతి వ్యక్తికి తెలివితేటలు ఉంటాయని దాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువుపట్ల ఆసక్తి కలిగి రాణించగలరని అన్నారు. ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ విద్యార్థులకు మెనూ ప్రమాణాలను పాటిస్తూ పౌష్టికమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బషీర్ అహ్మద్, కాంగ్రెస్ నాయకులు రాజు, లక్ష్మణ్, తరుణ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ, మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరమ్మ, పట్టణ మహిళ అధ్యక్షురాలు విజయలక్ష్మి, నందిని తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే



**కోస్గిమేజర్ న్యూస్:** వినాయక నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా కోస్గి పట్టణంలోని వినాయక మండపాలను మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సోమవారం సందర్శించారు.పట్టణములో ని వేణుగోపాలస్వామి మందిరం, శాస%శీ% కాలనీ, విజేత నగర్ లో గణనాథులని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు స్నేహ భావాన్ని పెంపొందిస్తుందని అన్నారు. సేవా భావంతో యువత ముందుండాలని వినాయక నిమజ్జన కార్యక్రమ సమయంలో భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రామకృష్ణ, వెంకట్ నర్సింలు జనార్దన్ రెడ్డి, కోనేరు సాయప్ప, మోహన్ గౌడ్, చెన్నప్ప, వెంకట్ రాములు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757